# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన కాకినాడ జిల్లా బాక్సింగ్


అనంతపురము | సంపుటి:02 | సంచిక:112 | మంగళవారం | డిసెంబర్ 17, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Eluru , Kadapa,Vijayawada, Circulated at AndhraPradesh & Telangana





# ఓ నాయక ఇదేనా మీ నీతి..

## రంగ..రంగ.. ఏమిటీ శ్రీరంగ నీతులు..

- అక్రిడేషన్ అపర సంజీవిని అయ్యిందా.. అలా చేశారా
- అక్రిడేషన్ లేకపోతే అరణ్యముకు పంపిస్తారా..
- ఆ నేతలు మూతులు నాకితేనే అన్ని వస్తాయా
- ఆ ప్రభుత్వం వారిదే.. ఈ ప్రభుత్వం వీరిదేనా
- అలా అనడానికి అది నోరేనా ఇంకేదయినా..?
- వైసీపీ ఉన్నప్పుడు ఒక కులం... కూటమి లో ఇంకోకులమా..
- కలానికి కులం అంటగడుతుంటే మీకక్కుర్తికి...?
- ఎంఫ్యాన్మెంట్ ఉంటే ఏదయినా చేయొచ్చా ..
- ఎంఫ్యాన్మెంట్ ఉంటే ఎన్ని తప్పులైన చేయొచ్చా..
- నాడు పెత్తనం చేసింది మీరే కదా..
- మీరెందుకు అక్రిడేషన్ లో అక్రమాలకు అడ్డుకట్ట వేయలేదు..
- అన్నింటికి ఆ అని అడ్డగోలు చేసి ..
- అయ్యా అన్ని ఘోరాలు చూడలేదని అంటారా ..
- అది నాలుక లేక తాటిమట్టా..
- తప్పులు చేస్తూ తీర్పులు ఇచ్చేది మీరేనా..
- మీ అనుభవం దేనికోసం...
- ముఖ్యమంత్రి గారు మీకేమైనా చెప్పారా ఇలా ముష్టి పనులు చేయమని..
- అక్రిడేషన్ ఇవ్వడంతో ఆర్థిక వ్యవస్థ కుదేలు అవ్వుతుందా..
- అక్రిడేషన్ ఇస్తే అమరావతి ఆగిపోతుందా
- ఎంఫ్యాన్మెంట్ తో యాడ్స్ పొంది ఎన్ని ఓట్లు వేయించారు. .
- మీ ఎంఫ్యాన్మెంట్ పేపర్లు ఎన్నికోట్ల ప్రజలకు తెలుసు..
- సంపాదకులు అంటే ఒకటే గా..
- ఎంఫ్యాన్మెంట్ ఉంటే మీకు సంపాదన వస్తుందేమో
- మా సంపాదకత్వం చావదు గా
- తెలంగాణ లో దిక్కులేదు..
- ఇక్కడ తిక్క చేష్టలేందుకు..
- ఇలా చేసే ఆ కస్తూరిని కుట్రలో ఇరికించారా..
- మీ కమ్మని మాటలతో ఇంకెన్ని కొంపలు ముంచుతారు..
- ఓ కలమా చూస్తున్నావా ఈ కలిమాయ..
- కలం శాస్వితం...కాసులు కాదు ..
- కలం పై కలమే కుట్రలు చేస్తుంటే..
- కవ్వింపు కాదా ఈ పాడు లోకంలో ..
- సత్తా ఉంటే సమన్యాయం చెయ్ లేదంటే సమస్య సృష్టించకు..
- సత్యాన్ని దాచలేవు...ధర్మాన్ని చెరపలేవు..
- నేడు నీది ..రేపు ఇంకొకరిది..
- ఏమిటీ దుర్మార్గం . .ఎందుకింత నీచం...


(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)


"ఔను నిజం, ఔను నిజంఔను నిజం, నీవన్నది నీవన్నది, నీవన్నది,నీవన్నది నిజం, నిజం!లేదు సుఖం, లేదు సుఖం,లేదు సుఖం జగత్తులో!బ్రదుకు వృథా, చదువు వృథా,కవిత వృథా! వృథా, వృథా!మనమంతా బానిసలం,గానుగలం, పీనుగలం!వెనుక దగా, ముందు దగా,కుడి యెడమల దగా, దగా!మనదీ ఒక బతుకేనా?కుక్కల వలె, నక్కల వలె!మనదీ ఒక బతుకేనా?సందులలో పందులవలె!నిజం సుమీ, నిజం సుమీ,నీవన్నది నిజం సుమీ!బ్రతుకు ఛాయ, చదువు మాయ,కవిత కరక్కాయ సుమీ!లేదు సుఖం, లేదు రసం,చేదు విషం జీవఫలం!జీవఫలం చేదువిషం,చేదు విషం, చేదు విషం!ఔను నిజం, ఔను సుమా,ఔను నిజం నీవన్నది!నీవన్నది, నీవన్నది,నీవన్నది నిజం, నిజం!"మహానుభావుడు శ్రీశ్రీ మహాప్రస్థానంలో ఎంత బాగా చెప్పాడో అదే జరుగుతోంది కాబోలు నేడు.


మిగతా 2లో





# 2026 అక్టోబర్ నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి

## పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్ళు

**-పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్ర ప్రజల జీవనాడి**
**-2025, ఏప్రిల్ నాటికి 16, 400 ఎకరాల భూసేకరణ పూర్తి చేయాలనీ లక్ష్యం**
**-ఆర్ అండ్ ఆర్ 2026 నాటికి పూర్తి చేయాలనీ ప్రణాళిక సిద్ధం**
**-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు/ పోలవరం : పోలవరం ప్రాజెక్ట్ ను ఎట్టిపరిస్థితులలోనూ 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారు. సోమవారం పోల వరం ప్రాజెక్ట్ పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం పాత్రికేయుల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల జీవనాడి అన్నారు. ఈ ప్రాజెక్ట్ ను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు అంతర్జాతీయ నిపుణుల కమిటీ, కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ తో చర్చించామని, ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు దశల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేస్తామ న్నారు. డయాఫ్రమ్ వాల్, ఈ సి ఆర్ ఎఫ్ నిర్మాణ పనులను సమాంతరంగా చేపట్టవచ్చని నిపుణులు సూచించారన్నారు.. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ పనులు స్థానంలో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులను జనవరి, 2వ తేదీన చేపట్టనున్నామని, అందుకు అవసరమైన యంత్ర సామాగ్రిని ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు 2026, మార్చ్ నెల నాటికి పూర్తిచేస్తామని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారని, కానీ 2025, డిసెంబర్ నాటికి పూర్తిచేయవలసిందిగా కోరుతూ లక్ష్యాన్ని నిర్దేశించామన్నారు. ఈసి ఆర్ ఎఫ్ గ్యాప్ 1 పనులు ఫిబ్రవరి, 2026 నాటికి, గ్యాప్ 2 పనులు 2027 డిసెంబర్ లోగా


మిగతా 2లో





## రైతులుకు గిట్టుబాటు ధరతో పాటు సకాలంలో చెల్లింపులు చేస్తాం

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్





## పోలవరం ప్రాంతంలోని సమస్యలు పరిష్కరించండి

సీఎం నారా చంద్రబాబు నాయుడికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి

## దక్షిణ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

2 ఏపీకి మూడ్రోజుల వర్ష సూచన






## పిఠాపురానికి వంద పడకల ఆసుపత్రి

ప్రజాభూమిప్రతినిధి,పిఠాపురం :- పిఠాపురం నియోజకవర్గ ప్రజల కల నెరవేరుస్తూ, గతంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల సామర్థ్యం కలిగిన ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం ప్రభుత్వం జీవో ఎంఎస్ 156 నంబరుతో ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పిఠాపురం ఆస్పత్రి సామర్థ్యం పెరగడంతో పాటు ప్రత్యేక సౌకర్యాలు, అదనపు సిబ్బంది రానున్నారు.పిఠాపురం ఆసుపత్రిలో సౌకర్యాల కల్పన, వసతుల పెంపు కోసం రూ.38.32 కోట్లను ప్రభుత్వం విడుదల చేస్తుంది. పెంచిన పడకలకు అవసరమైన ప్రత్యేక భవనాలు, ఆపరేషన్ థియేటర్లు, వార్డులు, కావలసిన ప్రత్యేకమైన సౌకర్యాల కల్పనకు ఈ నిధులను వెచ్చిస్తారు.


మిగతా 2లో



IN LOVING MEMORY



V. SHALEM CLINTON
DOB: 18-8-1996
Slept in the Lord 17-12-2018
Those who die in the Lord will live, their bodies will rise again. *Isaih 26:19*
'You are in our hearts' ever & forever ...
Daddy: **VV Rao**
Mummy: **Diamond Ruth**
Sister: **Neethi Sharon**

ప్రజాభూమి

## దక్షిణ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం... ఏపీకి మూడ్రోజుల వర్ష సూచన

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నేడు దక్షిణ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడించింది. ఇది రాగల 48 గంటల్లో మరింత బలపడి తీవ్ర అల్పపీడనంగా మారుతుందని తెలిపింది. క్రమంగా పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తూ తమిళనాడు తీరం వైపు వస్తుందని ఐఎండీ వివరించింది. దీని ప్రభావంతో ఏపీలోనూ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ వెల్లడించింది. కోస్తాంధ్ర, రాయలసీమలోని మిగిలిన ప్రాంతాల్లో 17 నుంచి 20వ తేదీ వరకు ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది.

# ఓ నాయక ఇదేనా మీ నీతి . .

మొదటిపేజీ తరువాయి

పాపం, పుణ్యం, ప్రపంచమార్గమని అనుకుంటూ కష్టం, సుఖం ఏమీ ఎరుగని పూవుల్లాగా అయిదారేడుల పాపల్లాగా మెరుపు మెరిస్తే,వాన కురిస్తే,ఆకసమున హరివిల్లు విరిస్తేఅవి మాకే అని ఆనందించే కూనల్లాగా అనుకుంటూ అక్రిడేషన్ కమిటీ వేస్తే మాకే ఉండాలని అంతా మాదే నని అదేమిటి ఇదేమిటని ఆలోచన చేయ కుండా ఎచ్చటి కెచటికో ఎగురుతుపోతు ఈలలు వేస్తుంటే మిగిలిన వారందరూ ఎర్రిబాగులో రులాగా ఎదురుచూపులు చూడాలని అనుకోవడం ఎంతవరకు సమంజసం అన్నది ఆలోచన చేయాలి.ఎక్కడ చూస్తే అక్కడ వీరైవిశ్వరూపమున విహరిస్తుండేపర మాత్మలలాగా... పతివ్రత పరమాన్నం వండితే తెల్లార్లు చల్లారకుండా ఉండి నట్లు ఆ ప్రభుత్వంలోనూ అన్ని కుట్రలు చేసి అన్యాయపు పనులు చేసి అన్ని జిల్లాల్లో అక్రిడేషన్ కమిటీ లో వీరి అనుయాయులను నియమించి ఏలుబడి సాగించి ఈ ప్రభుత్వం రాగానే ఆ ప్రభుత్వముపై చిలుక పలుకులు పలుకుతుంటే పక్కున నవ్వుతోంది పత్రికా లోకం.మాదే, మాదే సమస్తవిశ్వం! మేమే ఈ లోకపు భాగ్యవిధాతలని భావిభా రత కర్తలమని భావించి అర్హత ఉందొ లేదో చూడక అడ్డగోలు గా అక్రిడేషన్ లు ఇచ్చే విధానంలో అన్ని విధాలా పాలు పంచుకుని అప్పుడు అంతే నాదే కదా యూనియన్ నాయకులంతా నా మాటే వింటారు కదా అని అతిగా ఆశపడిన కస్తూరి అనే అధికారిని ఈ నాడు బాధితురాలిని చేసింది ఈ పెద్ద మనుషులే కాదా అన్నది అందరినోట వినిపిస్తుంటే విస్తుపోయి చూస్తోంది ఈ విచిత్ర పత్రికా ప్రపంచం. అయితే .ఇందులో ఆమె పాండిత్యం కూడా కొంత లేకపోలేదనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి.కానీ అసలైన కుట్రలు తెలుసుకోలేక పోవడంతో కూటమి ప్రభుత్వంలో కొంత కాలం కష్టమైన నష్టమైన భరించక తప్పద నుకొండి. కానీ కళ్ళబొల్లి మాటలతో కలాన్ని కించ పరిచే విదంగా కుట్రలు చేసే కామ్రేడ్ లు ఉన్నంత వరకు తప్పదు ఈ కలానికి కళంకితం. ఇక్కడ ప్రధానంగా ప్రతి సంపా ద కుడు ప్రత్యక్షంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే అక్రిడేషన్ అనేది అపర సంజీవివి చేసిన అపర మేధావులు ఎవరు. అక్రిడేషన్ లేక పోతే అరణ్యములో బ్రతకిన ట్లేనా...అక్రిడేషన్ ఉంటే పత్రికలు బాగుపడ తాయా అక్రిడేషన్ ఉంటే అడ్డగోలు వ్యవహారం చేసుకోవచ్చా అన్నది నిశితంగా ఆలోచన చేయాలి. అక్రిడేషన్ లు ఇప్పిస్తానని మీ అందరికి మేమే నాయకు లము అన్న నేతలు ఆ అప్రభుత్వం లో మూతులు నాకీ మొండి వాడు అన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మెప్పు కోసం ముష్టి పనులు చేసి ముష్టిని మూట కట్టుకుని మూతులు తుడుచుకుని కూటమి ప్రభుత్వం రాగానే అబ్బే మాది ఈ కులం అబ్బా ఈ ప్రభుత్వమే మా కుల దైవమంటూ కారుకూ తలు కూస్తూ కలాన్ని కించపరిచేలా చేస్తుంటే ఇదేమి కలికాలమురా నాయనా కలాన్ని నమ్ముకున్న వారు కన్నీరు కార్చితే పరువు పోతుందని కన్నీటిని దిగమింగుకుని ఓ కాలమా ఈ కలనికి ఏమిటీ పోయే కాలమని ఆవేదన చెందుతున్నారు.

అలాగే ఇంకొక ప్రధాన విషయం ఎంప్యానెల్మెంట్. ఎంప్యానెల్మెంట్ అనేది ఏ పత్రిక అయిన చేసుకోవచ్చు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పత్రిక సంపాదకులు తమ పత్రికను ఇచ్చి చేసుకోవచ్చు. అయితే ఇన్ని సంవత్సరాల కాలం ఎందుకు ఎంప్యానెల్మెంట్ చేయలేదు. పెండింగ్ లో ఎన్ని దరఖాస్తులు ఉన్నాయని చూస్తే అది అంతుచిక్కని ప్రశ్న.కారణం ఆ కొద్దిమంది మాత్రమే కాసులు సంపాదించి కూడా బెట్టుకుని కోటీశ్వరులు కావాలి మిగి లిన వారు కాకుల్లా కావు కావు మంటూ కేకలు వేసి కామ్ అవ్వాలి.అర్హులైన వారందరికీ ఎంప్యానెల్మెంట్ చేస్తే ప్రభుత్వం ఇచ్చే ప్రకటనల్లో పోటీ పెరిగి వాటాలు తగ్గిపోతా యని వీరికి బాధ తప్ప ప్రభుత్వ ఖజానా ఖాళీ అయిపోయి దివాళా తీసే పరిస్థితి రాదు. కార్పొరేట్ దిగ్గజాలకు కట్టబెట్టే కోట్లల్లలో కొంత తగ్గిస్తే కొన్ని వందల పత్రికలు కాపాడబడే పరిస్థితి ఉంది. కానీ ఆదిశగా అడుగులు వేసి తాము కొందరి వారము కాదు అందరి వారము అని చెప్పుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నామంటే ఇంతకంటే దిక్కుమాలిన పని ఇంకొకటి ఉంటుందా అని ఊహించు కుంటేనే అస హ్యం వేస్తుంది. పోనీ కనీసం అక్రిడేషన్ అర్హు లైన వారంద రికీ ఇస్తే నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కలలు గన్న అంతర్జాతీయ రాజధాని అమరావతి ఆగిపోతుందా అక్రిడేషన్ లు ఆపేస్తే అమరావతి పూర్తవుతుందా... ఎందుకింతలా కొంతమంది పనికిమాలిన వ్యక్తులు ఈ పత్రికా రంగంలో ఉండి చేసేది శివపూజ పోయేది.... అన్నట్లు గా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు చేతనైతే సమస్య పరిష్కా రానికి కృషి చేయాలి కానీ సమస్య లేని చోట సమస్య లు సృష్టిస్తూ పైశాచిక ఆనందం పొందిన అది కొంత కాలమే తప్ప శాస్వితం కాదన్నది ఇప్పటికయిన కళ్ళు తెరిచి చూడాలని కలం కోరుకుంటుందని ఆ కొంతమంది గుర్తిస్తే ఈ గమ్యం సుగమము తుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# 2026 అక్టోబర్ నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి

మొదటిపేజీ తరువాయి

పూర్తి చేస్తామన్నారు గాని, ముందుగానే పూర్తి చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికా రులను కోరుతూ లక్ష్యాలను నిర్దేశించామ న్నారు. ప్రాజెక్ట్ సివిల్ పనులను 2026 మే, , జూన్ నాటికి పూర్తి చేస్తే ఒక సీజన్ ను కోల్పోకుండా ఉంటామని, 2026 నుండి ప్రాజెక్ట్ లో నీటి నిల్వ ఉండేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను కోరామన్నారు. ప్రాజెక్ట్ కుడికాల్వ, ఎడమ కాల్వ కనెక్టివిటీ పనులు 2026, జూన్ లోగా పూర్తి చేయాలనీ, స్పిల్ ఛానల్ పనులు 2026, జూన్ నాటికి పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులను అవసరమైన అనుమతులను త్వరితగతిన తీసుకువచ్చేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. 2014 నుండి 2019 తమ ప్రభుత్వ కాలంలో 72 శాతం పనులు పూర్తి చేశామని, గత ప్రభుత్వం కేవలం 3. 84 శాతం మాత్రమే పనులు పూర్తి చేసిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా ప్రాజెక్ట్ నిర్మాణ ఖర్చులో 2400 కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యతని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి తెలియజేసి, మొదటి దశలో 41 . 15 లెవెల్ నిర్మాణానికి మొదటి దశలో 12 వేల 157 కోట్ల రూపాయలు సాధించామన్నారు. వాటిలో 2345 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన 7 లక్షల ఇరవై ఏడు వేల ఎకరాలు కొత్త ఆయకట్టు తో పాటు, మరో 23 లక్షల ఎకరాలకు స్థిరీకరణ జరుగుతుం దన్నారు. 28 లక్షల మందికి త్రాగునీరు, 960 మెగా వాట్ల విద్యుత్ తో పాటు, విశాఖపట్నం పారిశ్రామిక అవసరాలకు, ప్రజలకు త్రాగునీటికీ 23 టీఎంసి ల నీరు అందుబాటులోకి వస్తుందన్నారు. , అందించవచ్చున్నారు. నదులు అనుసంధా నంలో భాగంగా ఇప్పటికే కృష్ణా డెల్టాకు పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని అందించా మన్నారు. అదేవిధంగా కృష్ణా నది నుంచి నాగార్జునసాగర్ కుడి మెయిన్ కెనాలకు, గొల్లపల్లి రిజర్వాయర్ వల్ల బనగచర్ల కు నీటిని అందించే పరిస్థితి ఏర్పడుతుంద న్నారు. ఉత్తరాంధ్ర సంబంధించి వంశధార ప్రాజెక్టుకు అవసరమైన అన్ని కార్యాచరణ ప్రతిపాదన సిద్ధం చేస్తున్నామన్నారు. పోలవరం.. వంశధార ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కరువు రహిత జిల్లాలుగా రూపొందుతాయ న్నారు. 2014 -19 ప్రాజెక్టు అభివృద్ధి కొరకు పగలు, రాత్రి తేడా లేకుండా పనిచే శానని, ప్రాజెక్ట్ ను క్షేత్రస్థాయిలో 28 సార్లు పరిశీలించి, 82 సార్లు వర్చువల్ గా సమీక్షిం చనున్నారు. అప్పర్, లోయర్ డాం గ్యాప్ 1, , గ్యాప్ 2, లోకి గోదావరి వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి 200 మీటర్లు దెబ్బతిన్నద న్నారు. దీనివల్ల 2400 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందన్నారు. అప్పట్లో రు. 440 కోట్లతో పూర్తి చేస్తే , ప్రస్తుతం 990 కోట్లు ఖర్చుగా పరిస్థితికి చేరుతుందన్నారు. సాండ్ ఫిల్లింగ్ కి రు.350 కోట్లు అవుతుందన్నారు. దీని వలన 2400 కోట్లుఅదనంగా అవుతుం దన్నారు. గతంలో రు.8242 కోట్ల నిధుల వస్తే.. రు.2342 కోట్ల రూపాయల నిధులను మళ్లించారన్నారు. ఇప్పటి వరకు ప్రాజెక్టు నిర్మాణ పనులు 76.79 శాతం పూర్తయ్యా యన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం పై నిపుణులతో 2 రోజులు వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణం కొద్దిగా పూర్తి కావలసి ఉందని, తరవాత వచ్చిన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ ను మార్చివేయడంతో సకాలంలో పనులు పూర్తి కాకపోవడంతో, 2020లో వచ్చిన అతి పెద్ద వరదల కారణంగా డయాఫ్రమ్ వాల్ పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. ఇది గత ప్రభుత్వం చేసిన పెద్ద తప్పిదమన్నారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, శాసనసభ్యులు చిర్రీ బాలరాజు, డాక్టర్ కామినేని శ్రీనివాస్, మద్దిపాటి వెంకటరాజు, కొలికపూడి శ్రీనివాసరావు, పితాని సత్యనా రాయణ, బడేటి రాధాక్రిష్ణయ్య (చంటి), బత్తుల బలరామకృష్ణ, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటే శ్వరరావు, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు ప్రభృతులు పాల్గొన్నారు.

# రైతులుకు గిట్టుబాటు ధరతో పాటు సకాలంలో చెల్లింపులు చేస్తాం



ప్రజాభూమి ప్రతినిధి, పోలవరం

కూటమి ప్రభుత్వ ఆధ్వ ర్యంలో రైతులకు సకాలం లో డబ్బు చెల్లిస్తూ గిట్టు బాటు ధర కల్పిస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ న్నారు.పట్టిసీమ గ్రామంలోని ధాన్యం కల్లాలను పరిశీలించిన పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ మరియు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు,ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు .ఈ కార్యక్రమంలో రైతులతో ముఖాముఖిగా సంభాషించారు, ధాన్యం కొనుగోలు లో ఎటువంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు,పోలవరం ఆర్ఎస్కే నుండి ప్రతి ఒక్క రైతు కూడా ప్రభుత్వానికి ధాన్యం అమ్మేలాగా చర్యలు తీసుకున్నామని, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రుసుము చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు.ఇది మంచి ప్రభుత్వం రైతులకు అండగా ఉండే ప్రభుత్వం అని అన్నారు . ఈ కార్యక్రమంలోప్రజాప్రతితులు కూటమి నాయకులు, అధికారులుతదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్ ముందు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఆందోళన

ప్రజాభూమి పలాస

పలాస కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ముందు మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు బైఠాయించి ఆందోళన చేశారు పలాస మండలం చిన్నబడం గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలను శ్రీనివాసరావు ధర్మరావు లను కిడ్నాప్ చేశారంటూ మంత్రి అప్పలరాజు ఆరోపించారు వెంటనే వారు ఎక్కడున్నారో చెప్పాలని డిమాండ్ చేస్తూ చేయకుంటే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని పోలీస్ అధికారులను హెచ్చరించారు ఈ రాష్ట్రంలో పరిపాలన ఎలా ఉంది అని చెప్పడానికి నేడు జరిగినటువంటి ఉదంతం ఒక నిదర్శనం రాత్రి 8 ,9 గంటల మధ్యలో మున్సిపాలిటీ అయినటువంటి చిన్నబడం గ్రామానికి చెందిన కుర్మాపు ధర్మారావు రజక సంఘం సభ్యుడు అయిన వ్యక్తి ని నలుగురు కానిస్టేబుల్ ఇంటికి వెళ్లి ఇద్దరు యూనిఫాంలో ఉన్నారు ఇద్దరు సివిల్ లో ఉన్నారుఅని చెబుతూ బలవంతంగా కారు ఎక్కించి తీసుకొని వెళ్లడం జరిగింది వెంట తీసుకెళ్లిన వ్యక్తుల వివరాలు అడిగితే తెలీదని చెప్పారు ఇదెక్కడ చోద్యం మంత్రి అప్పలరాజు

తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. మార్చి 5వ తేదీ నుంచి 25 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ వెల్లడించింది. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ఇంటర్ ప్రాక్టికల్స్ ఉంటాయని తెలిపింది. జనవరి 29న ఇంటర్ ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష ఉంటుందన్నారు. జనవరి 30న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ ఎగ్జామినేషన్ ఉంటుందని తెలిపింది.

# పిఠాపురానికి వంద పడకల ఆసుపత్రి

మొదటిపేజీ తరువాయి

పెరిగిన ఆసుపత్రి సామర్థ్యానికి అనుగుణంగా 66 మంది అదనపు వైద్య సిబ్బందిని నియమిస్తారు. వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది దీనిలో ఉంటారు. అలాగే అదనపు విభాగాలు కూడా రానున్నాయి. పిఠాపురం ఆసుపత్రికి జనరల్ సర్జన్, చెవి-ముక్కు-గొంతు నిపుణులు, కంటి వైద్యం, ఆర్థోపెడిక్స్, పెథాలజీ, డెంటల్, రేడియాలజీ వంటి కీలక విభాగాలు రానున్నాయి. నర్సింగ్, వైద్య సిబ్బంది పెరగనున్నారు. పవన్ హామీ ఇచ్చిన ఆరు నెలలలోపే దీన్ని అమలు చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యవసతులు కల్పన చేయనున్నారు. పిఠాపురం పట్టణంతోపాటు నియోజకవర్గంలోని గ్రామాలు, సమీపంలో పలు నియోజకవర్గాల ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# అమిత్ షాకు చేతకాకుంటే 1.25 కోట్ల సోదరీమణులకు అప్పగించాలి: కేజ్రీవాల్

## కేంద్రం ద్రవ్యోల్బణం పెంచుకుంటూ పోతుంటే, తాము ఉచితంగా ఇస్తున్నామన్న కేజ్రీవాల్

న్యూఢిల్లీ:ఢిల్లీని మేనేజ్ చేయడం మీకు చేతకాకుంటే ఆ విషయాన్ని అంగీకరించి తప్పుకోవా లని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ సీఎం కేజ్రీవాల్ సూచించారు. నగరంలోని 1.25 కోట్ల మంది సోదరీమణులకు అప్పగిస్తే వారు ఢిల్లీ సమస్య లన్నింటినీ సరిచేస్తారన్నారు. ప్రస్తుతం అమిత్ షా చేతిలో పవర్ ఉంటే... మహిళలు బాధితులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఢిల్లీలో రెండు ప్రభుత్వాలు ఉన్నాయని, ఒకటి కేజ్రీవాల్‌ది అయితే రెండోది కేంద్ర ప్రభుత్వమన్నారు. పాలు, కూరగాయలు, పప్పులు, బియ్యం ధరలను కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచిందని ఆరోపించారు. వారు ద్రవ్యోల్బణం పెంచుకుంటూ పోతుంటే తమ ఢిల్లీ ప్రభుత్వం మాత్రం ప్రజలకు అన్నీ ఉచితంగా వచ్చేలా చేస్తోందన్నారు.ఎన్నికల తర్వాత మహిళల ఖాతాల్లో తాము వేయబోయే రూ.2,100ను కూడా కేంద్రం తప్పుబడుతోందని ఆరోపించారు. డబ్బు వృథా చేస్తున్నారంటోందని, మహిళలు బాగుపడటం బీజేపీకి ఏమాత్రం ఇష్టం లేదని విమర్శించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ వద్ద ఎలాంటి అజెండా లేదని ఎద్దేవా చేశారు.

# పోలవరం ప్రాజెక్టుకు చంద్రబాబే శాపం

## మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజం

ప్రజాభూమిప్రతినిధి,గుంటూరు:

కూటమి ప్రభుత్వంలో సీఎంగా రెండోసారి పోలవరం ప్రాజెక్ట్ సందర్శించిన చంద్రబాబు, ఆ పనులపై నిస్సిగ్గుగా పచ్చి అబద్దాలు చెప్పారని వైయస్ఆర్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు వెల్లడించారు. ప్రాజెక్టు స్పిల్‌వే గేట్లు తమ ప్రభుత్వం అమర్చిందని, తమ హయాంలోనే ప్రాజెక్టులో 72శాతం పనులు పూర్తయ్యాయని చంద్రబాబు చెప్పుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు. గుంటూరులో వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు.పోలవరం ప్రాజెక్టు పనులకు చంద్రబాబు అబద్దాలు చూసి ప్రజలు నవ్వుకుంటు న్నారు. ప్రాజెక్టు సందర్శన తర్వాత, ఆయన మీడియా ముందు అసత్యాలతో కూడిన ప్రకటనలు చేశారు. 2014–19 మధ్య పోలవరం ప్రాజెక్ట్ కోసం రాత్రింబవళ్ళు పని చేశానని చెప్పుకున్నారు. నిజానికి ఆ ప్రాజెక్టును తామే కడతామని కేంద్రం ప్రకటించినా, కమిషన్లకు కక్కుర్తి పడిన చంద్రబాబు ఆ బాధ్యత తీసుకున్నారు. అది ఒక తప్పిదం కాగా, 2013–14 రేట్లకే ప్రాజెక్టు పూర్తి చేస్తామంటూ 2016లో అంగీకరించడం మరో తప్పిదం. ఇక ప్రాజెక్టు పనుల్లో చంద్రబాబు డ్రామాలు సరేసరి. ప్రతి సోమవారం పోలవరం అంటూ నానా హంగామా. స్పిల్ వే నిర్మాణం కొద్దిగా పైకి రాగానే దాన్ని పూర్తి చేయకుండానే దానిపై ఒక పెద్ద రేకును పెట్టి ఇదిగో గేటు పెట్టాం. పనులు పూర్తి చేసేశాం అంటూ భజన. అలా పచ్చి అబద్దాలు చెబుతూ, తన అనుకూల ఎల్లో మీడియా ద్వారా ప్రచారం చేసుకున్నారు. పోలవరం కోసం తెలంగాణ నుంచి ఏడు గ్రామాలను తన వల్లే ఆంధ్రలో కలిపారని, అసలు ఆ ప్రాజెక్టును తానే తీసుకువచ్చా నని, దాంతో స్వర్గీయ వైయస్ఆర్ కి ఎలాంటి సంబంధం లేదని చంద్రబాబు చేసుకుంటున్న ప్రచారం చూసి ప్రజలు నవ్వుకుం టున్నారు. చంద్రబాబు నిర్వాకం వల్లే డయాఫ్రం వాల్ దెబ్బతిన్నది. అయినా జగన్‌గారి ప్రభుత్వం కాంట్రాక్టర్‌ను మార్చేయడం వల్లే డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని చంద్రబాబు నిస్సిగ్గుగా అబద్దాలు చెబుతున్నాడు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తరువాత అమెరికా, కెనడా నుంచి నలుగురు ఇరిగేషన్ నిపుణులు పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు 2014–19 మధ్య జరిగిన తప్పిదల వల్లే పోలవరంకు నష్టం జరిగిందని చాలా స్పష్టంగా చెప్పారు. డయాఫ్రం వాల్ నిర్మించే ముందు గోదావరిలో ప్రవాహాన్ని మళ్ళించి, రెండు కాఫర్ డ్యాంలను నిర్మించాల్సి ఉంది. కానీ చంద్రబాబు ఆనాడు కాఫర్ డ్యాంలను నిర్మించకుండానే హడావుడిగా డయాఫ్రం వాల్ నిర్మించడం వల్ల, గోదావరి వరదకు అది దెబ్బతిన్నది అనేది వాస్తవం. నిపుణులు సైతం దాన్నే ధృవీకరించారు. చంద్రబాబు అవినీతి, అనుభవ రాహిత్యం వల్లే ఈ దుస్థితి ఏర్పడింది. అయినా దాన్ని కప్పి పుచ్చుకుంటూ గత మా ప్రభుత్వ పాలనలో పోలవరం దెబ్బతిన్న దంటూ చంద్రబాబు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నాడు. మళ్ళీ ఈరోజు కాఫర్ డ్యాంలు నిర్మిస్తున్నారు. ఇంకా డయాఫ్రం వాల్ నిర్మాణం అంటున్నారు. చంద్రబాబు అవినీతి, అసమర్థత వల్ల రెండోసారి రూ.900 కోట్లతో డయాఫ్రం వాల్ నిర్మించాల్సి వస్తోంది. గోదావరి ప్రవాహంను మళ్ళించకుండా డయాఫ్రం వాల్ నిర్మిస్తారా? నలభై ఏళ్ళ సీనియర్ అనిచెప్పుకునే చంద్రబాబు అసమర్థత కాకపోతే గోదావరి నదిని మళ్ళించకుండా ఎవరైనా డయాఫ్రం వాల్ నిర్మిస్తారా? అదే ఇతర దేశాల్లో చేస్తే విచారణ చేస్తారు. అవసరమైతే ఉరి కూడా వేస్తారు. పోలవరంను చంద్రబాబు ఏటీఎంలా వాడుకుంటున్నా రని ఆనాడు సాక్షాత్తూ ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అటువంటి చంద్రబాబు ఈరోజు గత మా ప్రభుత్వంపైనా, జగన్‌గారిపైనా బురద చల్లుతున్నారు. ఈరోజు కేంద్రం రూ.12,150 కోట్లకు గానూ మొదటిదశ కింద రూ.2300 కోట్లు విడుదల చేసింది అంటే దానికి కారణం ఆనాడు సీఎంగా వైయస్ జగన్ గారు చూపిన చొరవ. ఎన్నికలకు ముందు ఫైలు కేంద్ర కేబినెట్‌కు వెళితే, దాన్ని ఆమోదిస్తే, జగన్‌గారికి పేరు వస్తుందనే దురుద్దేశంతో, అప్పటికే బిజెపితో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు ఆ ఫైల్‌ను కేబినెట్ లో ఆమోదించవద్దని వత్తిడి చేయడం వాస్తవం కాదా? నిర్వాసితుల పునరావాస భారం తప్పించుకునేందుకే పోలవరం ఎత్తు తగ్గిస్తున్నారు. అలా పోలవరంను బ్యారేజీగా మార్చేలా చంద్రబాబు పని చేస్తున్నారు. పోలవరం ఎత్తును 41.15 మీటర్లకే పరిమితం చేసే కుట్రలో సీఎం చంద్రబాబు భాగస్వామిగా మారాడు. రెండో దశలో నిర్మించాల్సిన 45.72 మీటర్ల ఎత్తుకు కూటమి ప్రభుత్వం మంగళం పాడింది. ఇప్పుడు కేంద్రం నుంచి రూ.12,150 కోట్లు మంజూరు చేసిన సందర్భంలో కేంద్రంతో చంద్రబాబు ఏం మాట్లాడాడో తెలియదు. మొదటి దశ నిధులు విడుదల కాగానే ఎత్తు మొదటి దశకే పరిమితం చేస్తున్నారు.

నిర్వాసితుల పునరావాసానికి ఇవ్వాల్సిన రూ.30 వేల కోట్లు ఇవ్వకుండా తప్పించుకునేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలకు చంద్రబాబు సహకరిస్తున్నాడు. తద్వారా భవిష్యత్తులో పోలవరం ఒక బ్యారేజీగానే మిగిలి పోవాల్సిన పరిస్థితి తీసుకువస్తున్నారని అంబటి రాంబాబు ఆక్షేపించారు.

## జీడిపిక్కల కార్మికులకు ప్రజా సంఘాల మద్దతు



ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం

చిన్నింపేట జీడి పిక్కల ఫ్యాక్టరీని తెరిపించాలని ఆందోళన నిర్వహిస్తున్న కార్మికులకు వివిధ ప్రజా సంఘాల నాయకులు ఆది వారం మద్దతు ప్రకటించారు. ఫ్యాక్టరీ వద్ద ధర్నా నిర్వహి స్తున్న కార్మికులకు వద్దకు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చంద్ర మౌళి పద్మ, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తమ కార్యకర్తలతో చేరుకుని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడి పిక్కల ఫ్యాక్టరీ కార్మికులు గత నెల రోజులుగా పోరాడుతున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోక పోవడం దారుణమ న్నారు. తక్షణమే ఫ్యాక్టరీ తెరిపిం చి 409 మంది కార్మికులకు ఉపాధి కల్పించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున స్కీం వర్కర్లు కార్మికులకు మద్దతుగా రోడ్డుపై కి వస్తారని హెచ్చరించారు. యాజమాన్యం తమ స్వార్థ ప్రయోజ నాల కోసం ఫ్యాక్టరీని మూసివేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు పార్వతి, సిహెచ్.సత్య, కార్మిక నాయకులు ఎ వీరబాబు, చక్రధర్, గోవిందు, ధర్మాజీ, ఆది, కృష్ణారావు, శివ దుర్గాప్రసాద్, రామదుర్గ, జయలక్ష్మి, అన్నపూర్ణ, శివలక్ష్మి, దేవి, చంటి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## సంయుక్త పరిశీలనతో ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్, శాఖాధిపతులు సంయుక్త పరిశీలన నిర్వహించారు. అందులో భాగంగా నాల్గవ డివిజన్ లయోలా కాలేజ్ పరిసర ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి శాఖధిపతులే స్వయంగా ఫీల్డ్ లో దిగి ప్రతిరోజు సంయుక్త పరిశీలన చేయాలని తద్వారా ఒకరికొకరితో సమన్వయం ద్వారా ప్రజలకు ఎటువంటి సమస్యనైనా పరిష్కరించవచ్చుని, నగర పరిధిలో ప్రతిరోజు శాఖాధిపతులు, సర్కిల్ పరిధిలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ సిటీ ప్లానర్, సచివాలయం పరిధిలో సానిటరీ, ఎమినిటీస్ మరియు ప్లానింగ్ సెక్రెటరీ సంయుక్త పరిశీలన చేయాలని కమిషనర్ ఆదేశించగా, శాఖధిపతులు సర్కిల్ ఆఫీసర్లు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ లో ప్రజల సమస్యలను తెలుసుకొని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈ పర్యటనలు అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్, ఇంచార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు



ప్రజాభూమి ప్రతినిధి,భవానీపురం (ఎన్టీఆర్ జిల్లా) :

చిన్నారికి నూతన వస్త్ర బహుకరణ వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. వెలగ రవికిరణ్ – మయూరి దంపతుల కుమార్తె చిరంజీవి రేణుక వెలగ నూతన వస్త్ర బహూకరణ వేడుకలు భవానిపురంలోని శ్రీరస్తు కళ్యాణ వేదికలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు హాజరైన శాసనసభ్యులు కృష్ణప్రసాదు చిన్నారి రేణుకను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పెండ్యాల వెంకటాద్రి, శిరీష రాణి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు మాతంగి పుల్లారావుకు సన్మానం

ప్రజాభూమి ప్రతినిది,, నందిగామ



నందిగామ నియోజకవర్గం, వీరులపాడు మండలం సీనియర్ జర్నలిస్టు మాతంగి పుల్లారావును ఘనంగా సన్మానం చేసి సత్కరించారు. తెలంగాణ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్, తెలుగుదేశం నాయకుడు కాపా రాంబాబు , గ్రామ ఉపసర్పంచ్ పసుపులేటి సాయిబాబా లు పుల్లారావును ఘనంగా సన్మానించారు. పుల్లారావు పూర్వం జుజ్జూరు పాఠశాలల్లో చదువుకున్నారు. పూర్వ విద్యార్థుల సమక్షంలో పూర్వ విద్యార్థులు మరియు, ప్రముఖులు సన్మానించారు.

## లారీలో 450 బస్తాల రేషన్ బియ్యం సీజ్

ప్రజా భూమి ప్రతినిధి పుత్తూరు టౌన్ (తిరుపతి)

లారీలో అక్రమంగా తరలిస్తున్న 450 బస్తాల రేషన్ బియ్యాన్ని అధికారులు సీజ్ చేశారు. తిరుపతి జిల్లా పుత్తూరు టౌన్ రూరల్ మండలం రంజిత్ దాబా సమీపంలో పుత్తూరు మీదుగా తిరుపతి వైపు వెళుతున్న ఈచర్ లారీని అధికారులు, పోలీసులు తనిఖీ చేశారు. కెఎ 51 ఎజి 2015 నెంబరున్న ఈచర్ వ్యాన్‌లో ఫుల్ లోడ్‌తో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించి సోదా చేపట్టారు. 450 బస్తాల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి వెంటనే సివిల్ పోలీస్ స్పెషల్ స్క్వాడ్లు సీజ్ చేశారు. లారీని పుత్తూరు పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సుమారుగా 25 టన్నులు బియ్యం ఉన్నట్లు అంచనా. సివిల్ స్పెషల్ స్క్వాడ్ ఎంట్రీ తో రేషన్ షాప్ యజమానులలో గుబులు పుట్టుకుంది.



## వాటర్ రిజర్వాయర్ ను త్వరలో అందుబాటులోకి తీసుకురండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ప్రజలకు వాటర్ రిజర్వాయర్ లో నీరును త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 40వ డివిజన్, భవానిపురం లారీ స్టాండ్, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 1500 కిలో లీటర్ల సామర్థ్యం గల వాటర్ రిజర్వాయర్ ను త్వరితగతిన ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, శానిటరీ ఆఫీస్ లోని మరమ్మతులను త్వరితగతిన పూర్తిచేయాలని, అవుట్ ఫాల్ డ్రైన్ సరిగ్గా లేకపోవడం గమనించి అతి త్వరగా కట్టించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారుఈ పర్యటనలో 40 డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి, శానిటరీ సూపర్వైజర్ శివ రాంప్రసాద్, ఇంజనీరింగ్ శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.



## పీఎం సూర్యఘర్ అమల్లో బ్యాంకులే వెన్నెముక

- రుణ మంజూరు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి
- ఆర్థిక చేయూతకు, పర్యావరణానికి మేలుచేకూర్చే పథకమిది
- కరెంట్ జనరేషన్‌తో పాటు ఫ్యూచర్ జనరేషన్ బాగుకూ వీలుకల్పిస్తుంది
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

కుటుంబాలకు ఆర్థిక చేయూతకు, పర్యావరణ పరిరక్షణకు మేలుచేసే పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీయోజన పథకం అమలుకు బ్యాంకులే వెన్నెముక అని.. రుణ మంజూరు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు.

సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పీఎం సూర్యఘర్‌పై బ్యాంకర్లతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పథకం ద్వారా రాయితీతో ఇంటిపై సోలార్ ప్యానెల్‌ను ఏర్పాటు చేసుకొని, విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. ఈ పథకం కరెంట్ జనరేషన్‌తో పాటు ఫ్యూచర్ జనరేషన్ బాగుకు వీలుకల్పిస్తుందన్నారు. శిలాజ ఇంధనాలపై ఒత్తిడిని తగ్గించి, పునరుత్పాదక ఇంధన వనరులను సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు.

రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూ. 20 వేలు లబ్ధిదారు వాటాపోను మిగిలిన మొత్తాన్ని ఏడు శాతం తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చన్నారు. ఈ వ్యవస్థ ద్వారా ఏడాదికి దాదాపు రూ. 32 వేలు ఆదా అవుతుందని వివరించారు. మన అవసరాలకు సరిపడా మిగిలిన సౌర విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడం ద్వారా యూనిట్‌కు రూ. 2.09 ఆదాయం పొందొచ్చని వివరించారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా %ఓఓఓ.జూఎంబతీఋస్త్రష్టుతీ.స్త్రశీజ.అఅ% ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని, ఇప్పటికే స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, వివిధ శాఖల ఉద్యోగులకు పథకంపై అవగాహన కల్పించడం జరిగిందని.. ఈ నేపథ్యంలో పెద్దఎత్తున బ్యాంకు లింకేజీ దరఖాస్తులు వచ్చే అవకాశమున్నందున వాటిని సరళీకృత విధానాలతో త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ప్రతివారం పథకంపై సమీక్ష నిర్వహించనున్నామని, పథకం అమల్లో జిల్లాను నెం.1లో నిలపడంలో బ్యాంకులు కీలకపాత్ర పోషించాలన్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్‌లో భాగంగా ప్రతి శాఖా 15 శాతం వార్షిక వృద్ధి సాధించాలని, ఈ నేపథ్యంలో పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించాల్సిన అవసరముందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్, నోడల్ అధికారి ఎం.భాస్కర్, ఎల్‌డీఎం కె.ప్రియాంక, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీపీవో పి.లావణ్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సానుకూల పరులపై వైసీపీ నేతల దాడి

### తమకు న్యాయం చేయాలంటూ గ్రీవెన్స్ లో మొర పెట్టుకున్న బాధితులు

### మహిళ ఫోన్ హ్యాక్ చేసి లైంగిక వేధింపులు

### పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేసిన బాధిత మహిళ

### భూ సమస్యలపై వెల్లువెత్తిన వినతులు

### అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:

పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన షేక్ జానిబాషా విజ్ఞప్తి చేస్తూ.. తాను టీడీపీలో యాక్టివ్ గా ఉన్నానన్న కారణంతో తనపై నాటి వైసీపీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మణాయుడు అనుచరులు పగబట్టి.. తమ ఇంటిపైకి దాడికి వచ్చి కర్రలు రాడ్లతో ఇంట్లో సామాన్లను ధ్వంసం చేశారని.. తమను కొట్టి చంపేస్తామని బెదిరించారని.. తమపై దాడి చేసిన పీఎస్ ఖాన్ తో పాటు మిగిలిన వారందరిపై కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో మాజీ మంత్రులు దేవినేని ఉమా మహేశ్వరరావు, కేఎస్ జవహర్, లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావులకు విజ్ఞప్తి చేశారు. అర్జీని స్వీకరించిన నేతలు అర్జీపై విచారణ జరిపించి న్యాయం జగిగేలా చూస్తామని బాధితుడికి హామీ ఇచ్చారు.

అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలానికి చెందిన కాకర్ల సుబ్బరాయుడు విజ్ఞప్తి చేస్తూ.. నాటి వైసీపీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సహకారంతో పలువురి దళితులను తమపైకి ఉసిగొలిపి.. టీడీపీకి ఓట్లు పడకుండా పోలింగ్ బూత్ లో ఘర్షణకు దిగి.. తమపైనే అక్రమంగా ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టించారని.. దానిపై విచారించి తమపై అక్రమ కేసును రద్దు చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశాడు.

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం సీతారామపురం గ్రామంలో 2018 -2019 న వీధిలైట్ల ఏర్పాటుతో పాటు పిడబ్ల్యూడి పనులు, పారిశుద్ధ్య పనుల నిర్వహణతో పాటు గ్రామంలో చేసిన వివిధ పనులకు గాను తనకు రావాల్సిన రూ. 6,80,000 నేటికి రాలేదని.. దయచేసి తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని మాజీ సర్పంచ్ బాణావత్తు రాములు విజ్ఞప్తి చేశాడు.

కంచికచర్ల చెందిన ఓ మహిళ విజ్ఞప్తి చేస్తూ.. కంభం గ్రామానికి చెందిన వెంకట రాంభూపాల్ రెడ్డి అనే వ్యక్తి తన ఫోన్ ను హ్యాక్ చేసి తన, తన ఫ్యామిలీ ఫోటోలను మార్ఫింగ్ చేస్తూ.. లైంగికంగా తనతో కాలవాలని బెదిరిస్తున్నాడని.. తన వద్ద నుండి రూ. 7 లక్షలు తీసుకోవడమే కాకుండా.. దారిలో వెళ్తుంటే తనపై బలాత్కారం చేశాడని.. దీనిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే రాంభూపాల్ రెడ్డిపై చర్యలు తీసుకోలేదని. మహిళలను వేధిస్తున్న వ్యక్తికి పోలీసులు అండగా ఉండటం బాధామకరమని అతనిని వెంటనే అరెస్ట్ చాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

పల్నాడు జిల్లా కారెంపూడి మండలానికి చెందిన లింగాల వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ.. తన సోదరుడు భార్యను వైసీపీ నేతలు టీజ్ చేయడంతో ప్రశ్నించన తన తమ్ముడు లింగాల లక్ష్మీ నారాయణపై దాడి చేసి కాళ్లు విరగ్గొట్టారని.. దానిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా నాడు పట్టించుకోలేదని.. తాము టీడీపీ అనుకూలంగా ఉండటంతోనే కేసును నిరుగార్చారని.. తన తమ్ముడిని కొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా పోలీసులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం తురకపాలెం గ్రామానికి చెందిన పిచ్చయ్య విజ్ఞప్తి చేస్తూ.. తాము గతంలో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూమిలో గ్రామస్తులు కొందరు తమకు దారి ఉందని తాము సాగుచేసుకున్న పంటను ధ్వంసం చేస్తున్నారని.. వారిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి వెళితే పోలీసులు పట్టించుకోవడంలేదని. ఆ భూమిలో ఎటువంటి బాట లేదని రెవెన్యూ అధికారులు తెల్చి చెప్పారని.. అయినా తమ పంటను ధ్వంసం చేస్తున్నారని.. వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని నేతలకు పిచ్చయ్య విజ్ఞప్తి చేశాడు.

నెల్లూరు జిల్లా సైదాపురం మండలం వేములచేడు గ్రామానికి చెందిన దాసరి గాయత్రి విజ్ఞప్తి చేస్తూ.. దక్కిలి గ్రామానికి చెందిన సాయిప్రసాద్ అతని స్నేహితుడు తనను మోసగించి తన వద్ద 25 లక్షలు తీసుకుని మోసం చేశారని.. తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.


కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం రాంపురం గ్రామానికి చెందిన ముల్లా ఖాతూన్ బీ విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వంలో తమ పేరిట మంజూరైన హౌసింగ్ లోన్ డబ్బులను మరొకరికి ఇచ్చి తమను అధికారులు మోసం చేశారని.. దీనిపై వారిని అడిగితే తమపై దౌర్జన్యానికి వస్తున్నారని తమను మోసం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పసుపు సీతాఫలం వచ్చేసిందండోయ్...

### థాయిలాండ్ నుండి వచ్చి బుర్రిలంకలో పురుడు పోసుకున్న పసుపు సీతాఫలం.

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





ఏటేటీ పసుపు సీతాఫలమా... నువ్వు ఎప్పుడు, ఎక్కడి నుంచి వచ్చావు తల్లీ...?నేనేమీ వచ్చేయలేదండి.. తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం బుర్రిలంక సప్తగిరి నర్సరీ రైతు కుప్పాల దుర్గారావు ఉన్నారు కదండీ ఆయన తీసుకొచ్చారండి. నేను ఉండేది థాయిలాండ్ దేశంలో. అక్కడి నుంచి ఈ దుర్గారావు ఎన్నో కొత్తరకం మొక్కలు తీసుకొచ్చి ఇక్కడ ఉత్పత్తి చేయడం మీకు తెలిసిందే కదండీ.ఓహో...ఆయన తీసుకొచ్చారా...! అయితే ఇక నీవు మా ఇంటి దానివే. ఎందుకంటే నీవు జీవం పోసుకున్నది ఇక్కడే కదా మరి అవునండి.. మూడేళ్ల క్రితం నా మొక్కను తీసుకొచ్చి ఇక్కడ నాటారు. ఇప్పటికి పెరిగి పెద్దయి పండు నయ్యాను. ఇక నా ప్రత్యేకతలు ఏంటంటారా చాలా ఉన్నాయండోయ్. ఒక్క పసుపు రంగ మాత్రమే కాదు సీతాఫలం జాతిలో నేనొక విచిత్రమైన రకాన్ని. నా లోపల గుజ్జు ఎంతో రుచికరంగా ఉంటుంది. అంతేకాదు చాలా గట్టిగాను ఉంటుంది చాకుతో కోసుకుని తినే విధంగా. పై తొక్క దలసరిగా ఉండటం వల్ల దాన్ని ఒలుసుకొని లోపల భాగాన్ని ముక్కలు ముక్కలుగా కట్ చేసుకుని తినవచ్చు.అబ్బో చాలా ప్రత్యేకతలు ఉన్నాయే.అంతటితో అయిపోలేదండి. ఇక్కడ దొరికే సీతాఫలం ఏడాదికి ఒక్కసారి మాత్రమే దిగుబడినిస్తుంది. కానీ నేను రెండుసార్లు దిగుబడి కి వస్తాను.మాకు కావాలంటే నీ మొక్కలు దొరుకుతాయా...దుర్గారావు గురించి మీకు కొత్తగా చెప్పేదేముందండి. ఆయన తలుచుకుంటే ఎన్నో మొక్కలను ఉత్పత్తి చేస్తారు.థాయిలాండ్ నుంచి తీసుకొచ్చిన మొక్కను ఇక్కడ వాతావరణంకు అనుకూలంగా పెంచి పోషించారు. ఇప్పటికే ఆ మొక్క కాండాలకు అంట్లు కట్టి పది పదిహేను వరకు అమ్మకాలు సాగించారు. వచ్చే సంక్రాంతి తర్వాత మరిన్ని అంట్లు కట్టడానికి ఆయన సన్నాహాలు చేస్తున్నారు. ఏంటండీ... ఆ మొక్క ధర ఎంతో అడగాలని ఉందా.మొదట్లో మూడు నాలుగు వందలుంటాయి.ఉత్పత్తి పెరిగేకొద్దీ నలభై ఏభై రూపాలకు కూడా లభిస్తాయి.

అంటే రాబోయే రోజుల్లో పసుపు సీతాఫలం మా అందరికీ అందుబాటులోకి వస్తుందన్నమాట. నీకు మా కడియం ప్రాంతంలోనే గాక మా దేశంలో మంచి భవిష్యత్తు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ స్వాగతిస్తున్నాం.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న
# పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజా భూమి, పోలవరం



ఏ విధమైనటువంటి ఆటంకాలు లేకుండా పోలవరం ప్రాజెక్టు పనులు ముందుకు సాగాలని ఆంజనేయస్వామిని వేడుకున్నట్లు మనోహర్ చెప్పారు. రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్ట్ సందర్శన కొరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు , జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గూటాల గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం కూటమి నాయకులతో సంభాశించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని ,మొగల్ల హరిబాబు , ఆటపాకాల వెంకటేశ్వరావు ,టి. నర్సాపురం మండల అధ్యక్షులు అడపా నాగరాజు ,కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి , జనసేన నాయకులు సత్యనారాయణ రాజు, దుగ్గిన శ్రీను ,పాపోలు రత్తయ్య , సోయం రాజు మాస్టర్ ,తెలగంశెట్టి రాము ,బోరగం వెంకటలక్ష్మి నాగరాజు,సాయి, సంకు మధు, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు స్వాగతం పలికిన నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి,పోలవరం



పోలవరం ప్రాజెక్ట్ పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ని మర్యాదపూర్వకంగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు , ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ , ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు శాసనసభ్యులు లతో కలిసి పుష్పగుచ్చం అందజేస్తూ స్వాగతం పలికారు.

## ముంపు మండలాల్లో సమస్యలు పరిష్కరించాలని సీఎం చంద్రబాబుని కోరిన టిడిపి శ్రేణులు



ప్రజాభూమి ,వేలేరుపాడు

పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురయ్యే వేలేరుపాడు కుక్కునూరు మండలాలలో కో కొల్లలు గా గల సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని టిడిపి మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ సోమవారం పోలవరంలో కోరారు. ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన సీఎంను కలిసేందుకు అశోక్ టిడిపి శ్రేణులతో కలిసి పోలవరం వెళ్లారు .ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీఎం చంద్రబాబుకు అశోక్ అందించారు. ఇందులో ముఖ్యంగా పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, భూ నష్టపరిహారాల విషయంలో గత పాలకులు అనేక అక్రమాలకు పాల్పడ్డారని, వాటిపై విచారణ జరిపించి నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఇదేకాక 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు తరలించేనాటికి ప్యాకేజీ వర్తింప చేయాలని, మిగిలిపోయిన భూ నష్టపరిహారాలు, గృహ నష్టపరిహారాలు త్వరితగతిని అందించి పునరావాసాలకు తరలించాలని కోరారు. ప్రస్తుతం నెలకొన్నవిద్యుత్ లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని, ఆ వినతి పత్రంలో కోరారు. వినతి పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ముఖ్యమంత్రి సాధ్యమైనంత త్వరలో ఈ సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

## భీమవరం పట్టణంలోని పార్కుల సుందరీకరణకు ప్రత్యేక చర్యలు
### - జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజాభూమి భీమవరం



భీమవరం పట్టణంలోని వంశీకృష్ణ పార్క్, ఆదర్శనగర్, నరసయ్య అగ్రహారం ఏ ఆర్ కె ఏ స్కూల్ వద్ద, హౌసింగ్ బోర్డులో ఉన్న మూడు పార్కులను, అంబేద్కర్ జంక్షన్ వద్ద ఆహ్లాదకరంగా సుందరీకరణ పనులు చేపట్టుటకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, విశాఖపట్నం నుండి వచ్చిన ఆర్కి టెక్చర్ తులసి రామ్, మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి సోమవారం పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భీమవరం పట్టణ సుందరీ కరణలో భాగంగా పార్కులను ఆహ్లాదకరంగా అభివృద్ధి చేయుటకు ఏ విధమైన చర్యలు తీసుకుంటే బాగుంటుంది అని విశాఖపట్నం నుండి వచ్చిన సి.ఎస్.ఎఫ్ ఆర్కి టెక్చర్ తులసి రామ్ తో చర్చించడం జరిగిందన్నారు. పార్కుల అభివృద్ధి పరచుటకు అవసరమైన ప్రాథమిక అంశాలను తయారు చేసి అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.కుమార్ రెడ్డి శాఖల అధికారులను సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, సి ఎస్ ఎఫ్ ఆర్కిటేక్చర్ తులసిరామ్, మున్సిపల్ ఇంజనీర్ త్రినాథ్ రావు, హౌసింగ్ బోర్డ్ అసోసియేషన్ అధ్యక్షులు సరి పిడకల రామారావు, కార్యదర్శి జ్ఞానపాటి మధుసూదన రావు, తదితరులు ఉన్నారు.

## ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ వద్ద ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు
### ఈవారం అన్నా క్యాంటీన్ దాతలు భారత్ మాలి రమేష్ మాలి కైలాష్ మాలి సోదరులు

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక కాకినాడ రోడ్డులో గలఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ ఈ వారం రాజస్థాన్ మార్వాడీలు స్వర్గీయ లక్ష్మీదేవి సోగారం దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు భరత్ మాలి, కైలాష్ మాలి, రమేష్ మాలి సోదరుల ఆర్థిక సాయంతో అన్నా క్యాంటీన్ నిర్వహించి పేదలకు అన్నదానం చేశారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారకరామారావు సినీ రంగంలోకి ప్రవేశించి 75 సంవత్సరాలు పురస్కరించుకున్న సందర్భంగా వజ్రోత్సవ వేడుకలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ ఎన్టీఆర్ నట జీవితం 75 వసంతాలు పూర్తి చేసుకున్న సుఖ సందర్భంగా వజ్రోత్సవ వేడుకలు నిర్వహించామని ప్రతి సోమవారం నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం రాజస్థాన్ మార్వాడీలు ఆర్థిక సాయం చేశారని ప్రభుత్వం అన్నా క్యాంటీన్ జగ్గంపేట పట్టణానికి శాంక్షన్ చేసిందని తొందరలోనే భవన నిర్మాణం పూర్తి చేసి పేదల ఆకలి తీర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, వేములకొండ జోగారావు, య ల్లమిల్లి సీఎం, రాజస్థాన్ మార్వాడీలు మోతిలాల్ మాలి, చంపాలాల్ ప్రజాబత్, సునీలాల్ మాలి, ఛగన్లాల్ మాలి జితేంద్రరాజ్ పురోహితా జయంతి లాల్ మాలి మహేంద్ర కుమార్ మాలి, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# అంబరాన్ని తాగిన జర్నలిస్టుల ఐక్య సెమీక్రిస్మస్ సంబరం

**ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ సందేశం అందించిన రెవరెండ్ ఫాదర్ ఇంజమాల మైఖేల్**
**వేడుకలో కులమతాలకు, యూనియన్లకు,అతీతంగా పాల్గొన్న ఏలూరు జర్నలిస్టులు**
**జర్నలిస్టులు అందరూ ఐక్యంగా కలిసి కట్ చేసిన క్రిస్మస్ కేక్**
**క్రిస్మస్ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చిన్నారుల నృత్యాలు**
**ఫాదర్ ఇంజమాల మైఖేల్ సత్కరించిన జర్నలిస్టులు**
**పలువురు జర్నలిస్టులకు దృశ్యాలువతో సత్కారం**
**క్రిస్మస్ అనంతరం జర్నలిస్టులు కలిసి చేసిన ఆత్మీయ విందు**

ప్రజాభూమి,ఏలూరు

స్థానిక లేడీస్ క్లబ్ ఆవరణంలో ఏలూరు జర్నలిస్టులు ఆధ్వర్యంలో సభాధ్యక్షులు మత్తే బాబి అధ్యక్షతన నిర్వహించిన జర్నలిస్టుల ఐక్య సెమీక్రిస్మస్ వేడుకలు అంబరాన్ని తాకాయి, ముందుగా ప్రముఖ క్రైస్తవ గాయకులు జంగం సురేష్ స్టీఫెన్ క్రిస్మస్ గేయాలు ఆలపించారు,ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా రెవరెండ్ ఫాదర్ ఇంజమాల మైఖేల్ పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని అందించారు, అనంతరం సీనియర్



జర్నలిస్ట్ రాజు మాట్లాడుతూ,పాస్టర్ గేరా అబ్రహ్మాం,కైలే జోసెఫ్ క్రిస్మస్ శుభాలు తెలిపారు,అనంతరం ఈ వేడుకలో కొవ్వలి, పోతునూరు,నవాబుపేటకు,చెందిన పలువురు చిన్నారులు క్రిస్మస్ గీతాలు నృత్యాలు చేసి అలరించారు,అనంతరం సీనియర్ జర్నలిస్టులుకు చిరు సత్కారం చేశారు ఈ సెమీక్రిస్మస్ కు పూనుకున్న ఆర్గనైజర్ గుంపుల విక్టర్ బాబు ను పలువురు అభినందించారు,ఈ కార్యక్రమంలో ఏలూరు దెందులూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, శాటిలైట్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్, జర్నలిస్టులు కులమతాలకు యూనియన్లకు అతీతంగా పాల్గొన్నారు

# పోలవరం ప్రాంతంలోని సమస్యలు పరిష్కరించండి

### సీఎం నారా చంద్రబాబు నాయుడికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి.

ప్రజా భూమి ప్రతినిధి, పోలవరం

పోలవరం నియోజకవర్గంలో నెలకున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సోమవారం పోలవరం సందర్శనకు విచ్చేసిన సీఎం చంద్రబాబుకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. వేలేరుపాడులో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు ఎంపీ వినతి: పోలవరం ఏజెన్సీ ప్రాంతంలోని వేలేరుపాడులో మరో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. బుట్టాయగూడెంలో ఉన్న ఎమ్మార్ఎస్ లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇప్పటికే 100 శాతం సీట్లు భర్తీ అయినట్లు ఐటీడీఏ పిఓ ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న విపరీతమైన డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని పోలవరం ఏజెన్సీ ప్రాంతంలో గల వేలేరుపాడులో మరో ఈఎంఆర్ ఎస్ ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్రానికి ప్రతిపాదనలు పంపించాలని ఎంపీ విన్నవించారు.

**ప్రత్యామ్నాయ కాలనీ ఏర్పాటు చేయండి:**

తరచూ వరద ముంపునకు గురై ఇబ్బందులు పడుతున్న వేలేరుపాడు మండలం కమ్మరిగూడెంలోని 220 కుటుంబాలను ఆదుకోవాలని సీఎం చంద్రబాబుకు ఎంపీ విజ్ఞప్తి చేశారు. 2024 జులైలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు, 2018 నాటి వర్షాల సందర్భంగా పోటెత్తిన వరదలతో కమ్మవారిగూడెం ముంపునకు గురైందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. తరచూ వరదలు వల్ల ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ గ్రామానికి సమీపంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎత్తైన స్థలంలో పట్టాలు ఇచ్చి ప్రత్యామ్నాయ కాలనీని నిర్మించి ఇవ్వాలని ఎంపీ విన్నవించారు.

పెద్దవాగు సమస్య పరిష్కరించండి:

2024లో పరీవాహక ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పోటెత్తిన వరదలతో అశ్వారావుపేట మండలం కుందవల్లి గ్రామం వద్ద పెదవాగుపై నిర్మించిన మధ్యతరగతి ఇరిగేషన్ ప్రాజెక్ట్ డ్యామ్ యొక్క ఎర్త్ బండ్ కోతకు



గురికావడంతో డ్యాంలోని ఎర్త్ బండ్, పార్పెట్ వాల్, చూట్ డ్రెయిన్లు దెబ్బతిన్నాయని, భవిష్యత్తులో ఆకస్మిక వరదల్లో డ్యామ్‌కు ఎలాంటి నష్టం జరగకుండా ఉండేందుకు రూ.175 కోట్ల అంచనా వ్యయంతో తెలంగాణ ప్రభుత్వం స్పిల్‌వే సామర్థ్యాన్ని 40 వేల క్యూసెక్కుల నుంచి 1.08 లక్షల క్యూసెక్కులకు పెంచడం ద్వారా అక్కడ అదనంగా 5 వెంట్లు ఏర్పాటు చేయాలని, పెదవాగు ప్రాజెక్టును తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టుగా ప్రకటించాలని ప్రతిపాదించారని, రాష్ట్రాలలోని ఆయకట్టు ప్రాంతాల ఆధారంగా ఖర్చులు భరించాలని తెలంగాణ అధికారుల సూచనల నేపథ్యంలో పెదవాగు ప్రాజెక్టును రెండు రాష్ట్రాల సమ్మిళిత ప్రాజెక్టుగా చేపట్టేందుకు తెలంగాణ రాష్ట్ర అధికారులతో చర్చించడానికి వీలుగా నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఎంపీ కోరారు.

**పోలవరం బాధితులను ఆదుకోండి:**

పోలవరం మండలం టేకూరు R&R సమస్యలు, గృహాల నిర్మాణం,పునరావాస గ్రామాలకు బస్సులు, ఆసుపత్రి సౌకర్యాలు, దేవరగొందిలో (ప్రగడపల్లి)ll ప్యాకేజీలో విడుదల చేయాల్సిన మిగిలిన సొమ్ము, ఇళ్ల స్థలాలు, భూమి లేని పేదలకు సంబంధించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, 2015లో 1787 కుటుంబాలకు అధికారులు ఇచ్చిన హామీల అమలు కోసం 2016లో పోలవరం ప్రాజెక్ట్ కోసం ఖాళీ చేయబడిన 7 (ఏడు) గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని, పోలవరం పంచాయతీలోని పునరావాస గ్రామంలో 190 ఇళ్లు నిర్మించారని, మంజూరైన జాబితాలో 17 మంది పేర్లను చేర్చాలని ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు.

# హర్షిత స్కూల్ డైరెక్ట్ నందిగా రాణికి సిఐడి నోటీసు అందజేతకు ప్రయత్నం!


**స్కూల్ లోపల ఉండి విద్యార్థులు తల్లిదండ్రులతో ఆందోళనకు శ్రీకారం!**
**గంట గంటకు రాణి బులిటిన్లు ప్రచారం!**
**విద్యార్థుల తల్లిదండ్రులలో ఆందోళన**

ప్రజా భూమి ప్రతినిధి, తడికలపూడి

నందిగామ రాణి అనేక అవతారాలలో హర్షిత స్కూల్ లో ఎన్నారైలు స్థానికులను పీకల్లోతులో ముంచింది. ఎన్ఆర్ఐలే కదా మన వరకు రారని వచ్చిన తనను ఏమి చేయలేరని దేమాతో అందర్నీ ముంచింది. వాహన కొనుగోలుదారులు, వాహన డ్రైవర్లకు, స్కూలు సిబ్బందికి, ఏ ఒక్కరిని వదిలిపెట్టకుండా అందరికీ నామాలు పెట్టింది. ఎన్నారైలు మాత్రం పట్టు వదలని విక్రమార్కుల రాణిని పట్టుకున్నారు. వారికి రావలసిన డబ్బులు కోసం అనేక ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే సిఐడి రంగ ప్రవేశం చేసింది. వారిని సైతం వదలకుండా రాత్రి వరకు చుక్కలు చూపిస్తుంది. గత మూడు సంవత్సరాలుగా మండలంలోని తడికలపూడి హర్షిత విద్యాసంస్థల చైర్మన్ నందిగం రాణికి పెట్టుబడిదారులకు మధ్య జరుగుతున్న గొడవల విషయం అందరికీ తెలిసిందే. అయితే పెట్టుబడుల విషయంలో హర్షిత ప్రిన్సిపల్ నందిగాం రాణి ఇప్పటికే పలు కేసులలో అరెస్టయి జైలు శిక్ష కూడా అనుభవించారు. ఇదే విషయంపై రాజమండ్రి సిఐడి విభాగపు డిఎస్పి శ్రీనివాసరావు నేతృత్వంలో సోమవారం ఉదయం హర్షిత



విద్యాసంస్థల వద్దకు ప్రిన్సిపల్ అరెస్టు నిమిత్తం రావడంతో స్కూలు వద్ద కొంతసేపు ఉత్కంఠ నెలకొంది. సిఐడి విభాగపు పోలీ సుల రాకను పసిగట్టిన నందిగామ రాణి ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకుని తమ విద్యార్థుల తల్లిదండ్రులకు తనను అరెస్టు చేస్తున్నారంటూ తనను చంపే ప్రయత్నం చేస్తున్నారంటూ వీడియోల రూపంలో చేరవేసింది. దీంతోపాటు పాఠశాలలో ఉన్న విద్యా ర్థులను గేటు వద్దకు పంపించి పోలీసుల రాకను అడ్డుకుని పోలీసులు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసేలా చేశారు. అంతేకాకుండా ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆందోళనతో పాఠశాల వద్దకు చేరుకున్నారు. ఈ విషయంపై డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ హర్షిత విద్యాసంస్థలు పెట్టుబడి దారుల కంప్లైంట్ మేరకు ప్రిన్సిపల్ కం చైర్మన్ నందిగం రాణి కి నోటీసులు అందజేయడానికి రావడం జరిగిందని, ఇతర దేశాల్లో ఉన్న ఎన్నారై లతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన 65 మంది దగ్గర 30 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడి నిమిత్తం రాణి



తీసుకుని సమాధానం చెప్పకపోవడంతో కంప్లైంట్ దారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విద్యా సంస్థల వద్దకు రావడం జరిగిందన్నారు. ఉదయం 11 గంటల నుండి కూడా రాణి లోపలికి వెళ్లి తలుపులు వేసుకోవడంతో సిఐడి అధికారులు తమ బృందంతో గుమ్మం వద్దనే వేచి ఉన్నారు. ఇన్ని సంవత్సరాల నుంచి హర్షిత స్కూల్ పైన ఆరోపణలు వచ్చిన, జైలుకు వెళ్లి వచ్చిన, స్కూలు మాత్రం యధావిధిగా నడపడం విశేషం. విద్యా శాఖలో ఆమెకు అడుగున మడుగులు ఒత్తి అధికారులు ఉండడంతో ఆమె ఆడిందట పాడింది పాటగా కొనసాగింది. ఇన్ని జరుగుతున్న విద్యాశాఖ ఇప్పటివరకు ఏ విధమైన చర్యలు తీసుకుపోవడం, పిల్లలు భవిష్యత్తు ఆగమ్య గోచరంగా ఉండే పరిస్థితి నెలకొంది. ఇటీవల తడికలపూడి పరిసర ప్రాంతాలలో హర్షిత విద్యాసంస్థ ఆస్తులు జప్తు చేస్తున్నామని టామ్ టామ్ వేయించారు. ఏది ఏమైనా విద్యాసంస్థ పైన తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతపు ప్రజలు కోరుతున్నారు.

# ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి
### - రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచన

పెన్ పోరాటం,రాజమహేంద్రవరం

రెవెన్యూ శాఖాపరంగా బాధ్యతలు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలని రాజమహేం ద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారు. స్థానిక కోటిపల్లి బస్టాండ్ సమీపంలోని అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో మీ భూమి – మీ హక్కు పేరిట నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ సిబ్బంది అధికారుల పర్యవేక్షణలో పని చేయాలని సూచించారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మీ భూమి–మీ హక్కు పేరుతో శ్రీకారం చుట్టింది. ప్రతి ఉద్యోగి భాగస్వామ్యమై రెవెన్యూ శాఖను పటిష్ఠం చేయాలన్నారు. భూ అక్రమణలు, సరిహద్దు వివాదాలు, మ్యుటేషన్లు, భూరికార్డుల్లో మార్పుచేర్పుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు అందుకున్న 45 రోజుల్లో పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ఓ పక్క కొనసాగిస్తూనే ప్రజల ఆస్తుల రక్షణకు తమ కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కాగా ఎన్నో ఏళ్లుగా అర్బన్ తహసీల్దార్ కార్యాలయం పాత భవనంలోనే ఉందని, వర్షం వచ్చే సమయాల్లో అక్కడి అధికారులు, సిబ్బంది, వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల కొత్త భవనం నిమిత్తం తమకు ఒక వినతి పత్రం అందచేస్తే నూతన భవనం నిర్మాణానికి కావాల్సిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రజాభూమి



# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



ఆంధ్ర రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి పిఠాపురం పట్టణంలో ఆర్య వైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం చేయాలని పిలుపు ఇవ్వడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వర్మ, మర్రెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడింది పొట్టి శ్రీరాములుని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం ఆయన ఎంతో సేవ చేశారని అనేక రోజులపాటు నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు, పిఠాపురం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షుడు దంగేటి సత్యనారాయణ అనే సత్తిపండు, కార్యదర్శి కంచర్ల నగేష్, కోశాధికారి తాతాజీ, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు ఇమ్మిడిశెట్టి నాగేంద్ర, ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు కేతవరపు కృష్ణ, మద్దాల బుచ్చిబాబు, చెక్క సుబ్రహ్మణ్య శ్రేష్టి , వీరబాబు, నడిపిల్లి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం





ప్రజాభూమి గండేపల్లి.

-జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవంలో పెద్దాపురం ఎంఎల్ఏ చినరాజప్ప క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప చెప్పారు. సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ గ్రౌండ్స్ లో జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాజప్ప ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం వార్తల సేకరణలో బిజీగా ఉంటూ వత్తిడితో జీవించే జర్నలిస్టులకు ఇలా క్రీడా పోటీలు ఒక ఉత్తేజం అని చెప్పారు. జర్నలిస్టులు నిష్పక్షపాతంగా వార్తలు రాయాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మాట్లాడుతూ గెలుపు, ఓటములు కొలబద్ధగా కాకుండా స్నేహపూర్వక వాతావరణంలో ఈ పోటీలు జరగాలని ఆకాంక్షించారు.కాకినాడ జిల్లా ఎస్పీ . విక్రాంత్ ఐపిఎస్.మాట్లాడుతూ జర్నలిస్టులు ఎప్పుడు డ్యూటీలో బిజీగా ఉంటారు.ఇలా రాష్ట్రవ్యాప్తంగా అందరు జర్నలిస్టులు. ఓకే వేదికగా కలిసి క్రికెట్ ఆడటం నాకు చాలా ఆనందం అనిపించింది. క్రికెట్ అంటే నాకు చాలా ఇష్టం రాష్ట్రం నలుమూలల నుండి పోటీలకు హాజరైన జర్నలిస్టులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆదిత్య యూనివర్సిటీ చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి జర్నలిస్ట్స్ క్రికెట్ టోర్నీకి ఆతిధ్యం ఇవ్వడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. వైసీపీ నాయకురాలు కృష్ణప్రియ, పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు మాట్లాడుతూ జర్నలిస్టుల క్రీడా పోటీలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు.ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి, జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఓబులం ప్రసాద్, గౌరవ అధ్యక్షులు బోళ్ళ సతీష్ బాబు, ప్రచార కార్యదర్శి తలారి నాగలింగస్వామి, గౌరవ సలహాదారు అజయ్ ఇండియన్, అసోసియేషన్ నాయకులు తలారి రెడ్డప్ప, డి.హెచ్.వి. సాంబశివరావు, సిద్దు, లోవరాజు, పి.సూరిబాబు, వెలుగూరి రవి, వెంకటరత్నం, రాజేంద్ర, వేణుగోపాల్, నాగవర్ధన్ రెడ్డి, సురేంద్ర, కిషోర్, తదితరులు పాల్గొన్నారు. స్టేట్ -ఏ, ఈస్ట్ గోదావరి -బి, స్టేట్ -బి, ఈస్ట్ గోదావరి -ఏ జట్ల మధ్య పోటీలు ఆసక్తికరంగా సాగాయి. విన్నర్స్ రాయలసీమ స్టేట్ బి రన్నర్స్ ఉభయగోదావరి జట్లు నిలిచాయి.

# పెళ్ళికానుక అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జ్యోతుల నెహ్రు ఫౌండేషన్ పెళ్లి కానుక జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ పెళ్లి కానుక 20,000/- గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన ఆరుగొల్లు వెంకటరావు కుమార్తె సునీత రాణి కి చెక్ అందజేశారు. పేద కుటంబాలలో ఆడ బిడ్డలా వివాహ సమయం లో జ్యోతుల నెహ్రు ఫౌండేషన్ ఆర్ధికం గా ఆదుకుంటుంది అని ఎమ్మెల్యే నెహ్రూ తెలియజేశారు.ఈ కార్యక్రమము నియోజక వర్గం లో తూచా తప్ప కుండా అమలు చేస్తాము అని తెలిపారు. ఈ పెళ్లి కానుక ని పొందుటకు వివాహ సమయానికి 9 రోజులకి ముందు గా ఫౌండేషన్ ఆఫీస్ నందు నమోదు చేయుంచు కోవాల్సి వున్నది. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, తాళ్లూరు సర్పంచ్ శిలామంతుల వీరబాబు, మాజీసర్పంచ్ పి వెంకటేశ్వరరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, సుంకవిల్లి రాజు, కోండ్రు అప్పలరాజు, గద్దె మారుతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ సన్మోహన్ ఆదేశాల మేరకు షాప్ సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు.

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఎస్ బి ఐ స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న మీసేవ కార్యాలయంలో నందు పనిచేస్తున్న ముత్యం మాధవి పై జిల్లా కలెక్టర్ కి ప్రజా పరిష్కారం ఫిర్యాదు చేసిన శ్రీమతి బోడపాటి దుర్గ మరియు వాసంశెట్టి పోశయ్య పిఠాపురం పురపాలక సంఘం కమిషనర్ కి ఫిర్యాదు మేరకు విచారణ చేసి సదర్ రిపోర్ట్ ను 13- 12 -2024 జిల్లా కలెక్టర్ కాకినాడ వారికి అందజేయడం అందుపై జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు16 -12-2024 సాయంత్రము నుండి సంబంధిత మాధాపురం ఏరియా నందు ఎస్ బి ఐ ఎదురుగా గల మీసేవ కార్యాలయాన్ని మున్సిపల్ అధికారులు షాప్ ను సీజ్చేయడం జరిగింది.





# మానవ మేధస్సుకు పదును పెట్టే మహొన్నతమైన అంశం అవధానం

## పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పక్కన కొత్త ఆశ్రమంలో డాక్టర్ ఉమర్ అలీషా మాట్లాడుతూ మానవ మేధస్సుకు పదును పెట్టే మహొన్నతమైన అంశం అవధానప్రక్రియ అని, అన్నారు నేటి సమాజంలో అవధాన ప్రక్రియ లోపించడం వలన జడత్వం పెరిగి మానవుల్లో యుద్ధ కాంక్ష పేరుకు పోతుందని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి బ్రహ్మర్షి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. గీతా జయంతిని పురస్కరించుకుని పిఠాపురం కాకినాడ రోడ్డు నందలి పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో పీఠాధిపతి ఉమర్ అలీషా అధ్య క్షతన శ్రీమద్భగవద్గీత అష్టావధానం, కవి పండితులకు సత్కారం సభను నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలీషా మాట్లాడుతూ భగవత్ తాత్వాన్ని మానవాళికి అందించే మహొన్నత కార్యక్రమం అవధాన ప్రక్రియ అని పేర్కొ న్నారు. జీవాత్మ పరమాత్మ స్వరూపంగా పరిణామం చెందేటు వంటి అద్భుతమైన మార్గ దర్శనం భగవద్గీతలో ప్రసాదించబడిందని వెల్లడించారు. యుద్ధాలను నివారించడానికి భగవద్గీత సందేశం మానవాళికి ఎంతో అవసరమని సూచించారు. అవధాన కార్యక్రమాలు సమాజంలో విస్తరిస్తే మానవత్వం పరిఢవిల్లి మానవుడు మానవుడిగా మానవత్వపు







విలువలతో మనుగడ సాగించే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. అతి చిన్న వయసులో గీతావధానిగా గుర్తింపు తెచ్చుకున్న అష్టావధాని యర్రంశెట్టి ఉమామహేశ్వ రరావును అభినందించారు. తదుపరి గురుసహస్రావధాని డాక్టర్ కరిమెళ్ల వరప్రసాద్ సంచాలకులుగాతిరుపతి రాష్ట్రీయ సంస్కృత విశ్వ విద్యాలయానికి చెందిన అష్టావధాని యర్రంశెట్టి ఉమా మహేశ్వర రావు అవధానిగా జరిగిన భగవద్గీత అష్టావధాన కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదంగా కొనసాగింది. కార్యక్ర మంలో భాగంగా భగవద్గీత నందలి అనేక అధ్యాయాల్లోని విషయాలను ప్రస్థావించి వాటిని విశ్లేషిస్తూ పృచ్ఛ కుల ప్రశ్నలకు అవధాని సమాధానా లను అందించిన తీరు సభికులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమం ప్రారంభం లో ప్రముఖ నాట్యాచార్యులు సప్పా దుర్గా ప్రసాద్ నేతృ త్వంలో నటరాజ నృత్య నికేతన్ కు చెందిన నాట్య బృందం చేసిన ఆగమ శాస్త్ర ఆలయ నృత్య ప్రదర్శన వీక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది.అవధానం అనంతరం పృచ్ఛకులుగా వ్యవహరించిన లింగాల యాజ్ఞవల్క్య శర్మ, జోశ్యుల కృష్ణబాబు, అష్టావ ధాని కాకరపర్తి దుర్గాప్రసాద్, మార్ని జానకిరామ చౌదరి, దాయన సురేష్ చంద్రజీ, శతావధాని పోచినపెద్ది సుబ్రహ్మణ్యం, డాక్టర్ వేదుల శ్రీరామ శర్మ (శిరీష కవి), సూరంపూడి వేంకట రమణ మరియు ,నాట్యాచార్యులు సప్పా దుర్గా ప్రసాద్ మరియు వారి బృంద సభ్యులను పీఠాధిపతి ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.అనంతరం కవిపండితులకు సత్కార కార్యక్రమంలో భాగంగా సుమారు నాలుగు వందలమంది కవులను ఆలీషా ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పీఠం మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ, పీఠం సెంట్రల్ కమిటీ సభ్యులు ఏవివి సత్యనారాయణ, ఎన్.టి.వి. ప్రసాదవర్మ, పింగళి ఆనంద్ ప్రకాష్ అల్లవరపు నగేష్ ఓసుము మాణిక్యాలరావు భాస్కరు ు పాల్గొన్నారు.

# పిఠాపురం పాదగయా క్షేత్రంలో అపచారం

- ప్రసాదంలో విలయతాండం చేస్తున్న పింకు పురుగులు భక్తులు ఆందోళన
- పట్టించుకోని అధికార యంత్రంగం
- ఆలయ ఈవో శ్రీనివాస్ నిర్లక్ష్యానికి కారణం అని భక్తులు అంటున్నారు





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో రెండో కాశీగా పిలవబడుతున్న పిఠాపురం పాత గయ క్షేత్రంలో అపశృతి చోటుచేసుకుంది కుళ్ళిన శనగపప్పుతో ప్రసాదం తయారు చేస్తున్న ఆలయ యంత్ర ంగా భక్తులు మనోభావాలు దెబ్బ తినే విధంగా ఎంతో పేరుగాంచిన శ్రీ ఉమా కుక్కుటేశ్వర రాజరాజేశ్వరి అమ్మవార్ల పురోహితిక దేవి గా పదో శక్తిపీఠం పిలవబడుతున్న శ్రీ దత్తాత్రేయ స్వామి వారి కొలువుతీరిన క్షేత్రంలో ఇలాంటి అపచారమా అని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు

**కాసుల కోసం కక్కుర్తి పడుతున్న అధికారులు .**

నాణ్యతలేని సరుకులు తీసుకొస్తున్న అధికారులు దీనిపై వెంటనే దేవాదాయ శాఖ అధికారులు ఎంక్వయిరీ చేసి ఆలయ అధికారులపై తప్పు చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వ హిందు రీ పరిషత్ కార్య దర్శి ఆర్ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కుళ్లిపోయిన ప్రసాదం పెడతారా మాకు అంటూ ఆగ్రహంతో ఆలయ సిబ్బందిపై విరుచుకుపడిన భక్తులు

# కాకినాడ కలెక్టర్ ను అసభ్య పదజాలంతో దూషించిన పిఠాపురం కాంట్రాక్టర్ దివాణం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో అంబేద్కర్ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదులు పరిష్కారం కార్యక్రమంలో పిఠాపురం మున్సిపల్ కాంట్రాక్టర్ సూరవరపు దివాణం జిల్లా కలెక్టర్ సన్మోహన్ నోటితో చెప్పలేని పరాజ పదజాలంతో దూషించారు. నేను చేసిన పనులకు బిల్లులు చెల్లించడం లేదు. అని జిల్లా కలెక్టర్ కీ సూరవరపు దివాణం మున్సిపల్ కమిషనర్ కనకారావు పై ఫిర్యాదు చేసిన దివాణం

జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదుఇవ్వడమే కాకుండా ఎన్ని రోజుల నన్ను ఏడిపిస్తారు నన్ను బాధ పెట్టిన వాళ్ళు నాశనం అయిపోతారు. నా భార్య పుస్తెలు తాకట్టుపెట్టి వర్కులు చేస్తే ఇప్పుడు వరకు బిల్ ఇవ్వలేదు అని కలెక్టర్ కి చెప్పడంతో కలెక్టర్ చాలాసార్లు కంప్లైంట్ పెట్టారు మీరు నేను కమిషనర్ కి చెప్పాను మీరు కరెక్ట్ గా పనులు చేసి ఉంటే మీ బిల్లు నీకు వచ్చేది మీరు కరెక్ట్ గా పనులు చేయలేదు కాబట్టి బిల్లుకి కొద్దిగా లేట్ అవుతుందని చెప్పారు. ఆ మాటలు విన్న పిఠాపురం కాంట్రాక్టర్ సురవరపు దివాణం ఆగ్రహంతో



కలెక్టర్ పైవిరుచుకుపడి నోటికి వచ్చిన పదజాలంతో మాటలతో చెప్పుకోలేని పదజాలంతో కలెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్కడున్న పోలీసులు కల్పించుకుని కాంట్రాక్టర్ ని పోలీసులు బయటకి తీసుకొచ్చారు . సురవరపు దివానాన్ని అక్కడున్న కొంతమంది జనసేన నాయకులు సర్ది చెప్పడంతో వాళ్లపై కూడా విడిచిపడ్డాడు మాకెందుకులేని వదిలేసి వెళ్ళిపోయారు.

జిల్లా కలెక్టర్ పై విరుచుకుపడిన సురవరపు దివానంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పిఠాపురం మున్సిపల్ కాంట్రాక్టర్ సూరవరపు దివాణం మీడియా మిత్రులతో మాట్లాడుతూ నేను చాలా నష్టపోయాను నా డబ్బులు నాకు ఇప్పించండి నేను మా భార్య పుస్తెలు తాకట్టు పెట్టి మరీ వర్క్ చేయించాను మున్సిపల్ కమిషనర్ వర్క్ చేయించడం లేదని అంటున్నారు లంచాలు తీసుకున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. పిఠాపురం పురపాలక సంఘం కమిషనర్ పై మాట్లాడుతూ పిఠాపురం కమిషనర్ గా వచ్చిన ఇప్పటి వరకు పిఠాపురం టౌన్ లో ఒక్క సిమెంట్ రోడ్డు కూడా వేసిన పాపను పోలేదని దివాణం అన్నారు.ఇది ముమ్మాటికి పిఠాపురం మున్సిపల్ కమిషనర్ కె కనకారావువే కారణం అని దివాణం అన్నారు.

ఇన్ని సంవత్సరాల్లో ఏ కమిషనర్ ఇలా చేయలేదని ఇప్పుడున్న కమిషనర్ మూర?ంగా వెళ్తున్నాడని దివాణం అన్నారు

# అక్రమాలకు నిలయంగా మారుతున్న జగ్గయ్య చెరువు, మోహన్ నగర్

## మున్సిపల్ ఆస్తులను కాపాడండి కలెక్టర్ గారు

## తూతూ మంత్రంగా మున్సిపల్ భూ సర్వే

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో పురపాలక సంఘంలో పిఠాపురం నడిబొడ్డున జగ్గయ్య చెరువు మరియు మోహన్ నగర్ లో భూకబ్జరాయులు ఆగడాలు ఎక్కువైపోతున్నాయి వాళ్లకి వత్తాసు పలుకుతున్న పిఠాపురం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మరియు రెవెన్యూ డిపార్ట్మెంట్ . అధికారులుపిఠాపురంలో అంబేద్కర్ భవన్లో ఈరోజు సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదు పరిష్కారం కార్యక్రమంలో పిఠాపురానికి సంబంధించి జగ్గయ్యచెరువులోని అలాగే మోహన్ నగర్ లోని మున్సిపల్ ఖాళీ స్థలాలు పై అక్కడ ఉన్న నాయకులు గత పాలకులు పేరు చెప్పుకొని ఖాళీ స్థలాలు కాజేసి ఇల్లు నిర్మించుకోవడం జరిగింది. అలాగే మోహన్ నగర్ లోని ఖాళీ సైట్లు ఆక్రమించుకోవడం జరుగుతుంది దీనికి సంబంధించి ఈరోజు ప్రజాఫిర్యాదులో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు పదో వార్డు కౌన్సిలర్ అల్లవరపు నగేష్ టిడిపి నాయకులు నల్ల శ్రీను నాలం స్వామి కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగింది కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ పిలిచి తక్షణమే ఎక్కడైతే స్థలాల ఆక్రమించినై ఉన్నాయో వాళ్లకి వెంటనే నోటీసులు ఇవ్వాలి ఆ యొక్క కాళీ స్థలాన్న మున్సిపాలిటీ హాధుల్లోకి తీసుకోవాలని చెప్పారు. అలాగే పిఠాపురం ఎమ్మార్వో కూడా చెప్పడం జరిగింది ఎమ్మార్వో అండ్ రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు. పిఠాపురం తాసిల్దార్ మాత్రం ఆ స్థలం కోసం నాకు తెలియదండి ఎక్కడ కట్టుకున్నారని నాకు తెలియదు అన్నట్టుగా మాట్లాడడం ఆశాస్పదంగా ఉంది అని ఫిర్యాదుదారులు అన్నారు .కాసుల కోసం కుక్కుర్తి పడుతున్న అధికారులు ఉన్నంత సేపు మున్సిపాలిటీ స్థలాలు ఆక్రమణలకు గురవుతూనే ఉంటాయి. ఇప్పటికైనా పిఠాపురం ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిఠాపురంనియోజకవర్గ అంతా స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దాలని ఒక సంకల్పంతో పవన్ కళ్యాణ్ ఉన్నారని కలెక్టర్ అన్నారు. ఎటువంటి అక్రమాలు జరగకూడదని ఒక నినాదం తో పవన్ కళ్యాణ్ ఉన్నారు కాబట్టి పిఠాపురంలోని ఎక్కడైతే మున్సిపాలిటీ ఆస్తులను ఆక్రమించుకున్నారో అవన్నీ కూడా ఎమ్మార్వో మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు కి సెక్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# విజయవాడ విశ్వహిందూ పరిషత్ హైందవ శంఖారావం కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఆహ్వానం

ప్రజా భూమి జగ్గంపేట

జనవరి 5వ తేదీన విజయవాడలో జరిగే విశ్వహిందూ పరిషత్ హైందవ శంఖారావం బహిరంగ సభకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కు ఆహ్వానం అందించిన విశ్వహిందూ పరిషత్ జగ్గంపేట ప్రఖండ అధ్యక్షులు పాబోలు సీతారామస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరి 5వ తేదీనవిజయవాడ గన్నవరం విమానాశ్రయం సమీపంలో జరుగుతున్న హైందవ శంఖారావం కు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను ఆహ్వానించామని మా ప్రధాన డిమాండ్స్ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కలిగించేలా చర్యలు తీసుకోవాలని, దేవాలయాల్లో దేవాలయ ధర్మాదాయ శాఖలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని, దేవాలయాల దుకాణాలలో అన్య మతస్తులు పనిచేయరాదని, దేవాలయాల ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని, హిందూ ఆలయాలపై ఉన్మాదంతో కుట్రపూరితంగా దేవత విగ్రహాలను ధ్వంసం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించే నూతన జీవో తీసుకురావాలని, గోవధ నిషేధించాలని దేవాలయాల ఆదాయాన్ని ధర్మ ప్రచారానికి మాత్రమే వాడాలి అని గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని పాబోలుస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త



కొండబాబు, భారతీయ ధర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, అడబాల భాస్కరరావు, పాలచర్ల క్ సత్యనారాయణ, అడబాల ఆంజనేయులు, జాస్తి వసంత్, ఉప్పులూరి పల్లయ్య, కొత్త నాగ పండు, పిటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మైనార్టీ నేత గౌస్ మొహిద్దిన్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలో ప్రముఖ ఆడిటర్ గా పనిచేస్తున్న తోట సత్యనారాయణ కుమారుడు (వరుడు) చక్రధర్ వధువు సిరిశ్రీ రిసెప్షన్ ఎస్ వి కె పి కళాశాలలో ఘనంగా జరిగింది. ఈ రిసెప్షన్ వేడుకలలో వైసీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ వధు, వరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఒక్కటైన జంట సంసారం అనే సాగరంలోని కష్ట,సుఖాలను సమానంగా పంచుకొని ఒకరినొకరు అర్థం చేసుకుని ఆదర్శ జంటగా పదిమందికి ఆదర్శంగా నిలిచి నిండు నూరేళ్లు ఈ జంట ప్రేమ ఆప్యాయతతో మెలగాలని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఆకాంక్షించారు. ఈ రిసెప్షన్లో సయ్యద్ గౌస్ మోహిద్దిన్ తో పాటు పంభి వెంకట్ రెడ్డి, షేక్ మొహమ్మద్ రఫీ (సోషల్ మీడియా) పాల్గొన్నారు.

## జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగార్యాలీ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా విద్యుత్ అధికారులు ఇంధనం పొదుపు చేద్దాం భావితరాలకు వెలుగు నిద్దాం అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సబ్ కలెక్టర్ త్రివిక్రమ్ హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. తర్లపాడు రోడ్డులోని కరెంట్ ఆఫీస్ నుండి కంభం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఈ వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా ప్రజలకు విద్యుత్ పై అవగాహన కలిగేందుకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు లైన్ మాన్ లు తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లికి బెస్ట్ రీజియన్ చైర్పర్సన్ అవార్డు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తమిళనాడులోని మదురై ఇంటర్నేషనల్ 14. 15 తేదీన నిర్వహించిన. నిర్వహించిన ఐకాన్ ప్రోగ్రాం లో మార్కాపురం రీజియన్ చైర్ పర్సన్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ 2024వ సంవత్సరమునకు గాను బెస్ట్ రీజియన్ చైర్ పర్సన్ అవార్డును ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ కు యివ్వడం జరిగినది. ఈ సందర్భంగా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల నాకు మరింత బాధ్యత లు పెరిగాయని రాబోయే రోజుల్లో ఇంకా సభ్యులకు మరిన్ని అవార్డు రావాలని ఆకాంక్షించారు.

## ఇంజనీరింగ్ కళాశాల భౌతిక శాస్త్ర విభాగాధిపతిధి కొళమల డేనియల్ కి డానిరేట్ ఆవార్డు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం డాక్టర్.శామ్యూల్ జార్జి ఇంజ నీరింగ్ కళాశాల భౌతిక శాశ్ర విభాగాధిపతి కోకమల డేనియల్ కి, ఆచార్య– నాగార్జున విశ్వ విద్యాలయం, భౌతిక శాస్త్ర విభాగంలో, ప్రొఫెసర్ సంధ్యా కోల్ పర్యవేక్షణలో " స్ట్రక్చరల్, మార్ఫ్లాజికల్ అంద్' ల్యూమిని సెన్స్ స్టడీస్ ఆఫ్ మెగ్నిషియం జింక్ ఫాస్పేట్ నానో పౌడర్ డోప్ట్ విత్ ప్రసోడిమియం, సమేరియం, యూరోపియం అండ్ టెరియం అంమాన్స్ ఫర్ ఆప్టికల్ డివైసెస్" అనే అంశంపై పరిశోధనా గ్రంథం సమర్పించి నందుకు గాను ఈ డాక్టరేట్ అవార్డు లభించినదని, ఈ పరిశోళనా అంశంలో భాగంగా ఇటీవల ఎస్ ఆర్ ఎమ్ విశ్వవిద్యాలయం, గుంటూరు నందు జరిగిన ఫస్ట్ ఫస్ట్ రీసెర్చ్ స్కాలర్ సమిట్" లోని బెస్ట్ పేపర్ ప్రజంటేషన్ మీకు గోల్డ్ మెడల్ అవార్డు తో పాటు 5000/- నగదు బహలమణి మాడా అభించి సీట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రాజుబాబు ఒక ప్రకటనలో తెలిపార ఈ సంధర్భంగా డాక్టరేట్ పొందిన కొదమల డేనియల్ ని, కళాశాల టెక్నికల్ అడ్వైజర్ మరియు గా, మాజీ మంత్రి వర్యులు డాక్టర్. ఆదిమూలపు సురేష్ అకడమిర్ అడ్వైజర్ ఏ.సతీష్ సెక్రెటరీ. ఏ .వెశాల్ డీన్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ ఎం మాస్తయ్య వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## పొట్టి శ్రీరాములు ఉద్యమస్ఫూర్తి ఆదర్శప్రాయం

ప్రజాభూమి ఒంగోలు

పొట్టి శ్రీరాములు ఉద్యమ స్ఫూర్తి కార్యదక్షత, త్యాగనిరతి నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయమని ఎస్పి ఎఆర్.దామోదర్ తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 72 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ 58 రోజులు ఆమరణ నిరాహార దీక్షతో ఆత్మార్పణ చేసి అమరుడయ్యారనానరు. ఆయన బలిదానం ఫలితంగా 1953 అక్టోబరు 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం అవతరించినట్లు తెలిపారు. దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు కారణభూతుడయ్యారన్నారు. గాంధీ మార్గంలో నడిచి అనేక ఉద్యమాలలో ప్రముఖపాత్ర వహించారన్నారు. సత్యం, అహింస ఆశయాలతో హరిజనుల ఉద్ధరణకు పాటుపడ్డారన్నారు. అంటరానితనం నిర్మూలించేందుకు పొట్టిశ్రీరాములు చేసిన కషి ఎనలేనిదని కొనియాడారు. ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పి కె.శ్రీనివాసరావు, ఆర్ఐ సీతారామి రెడ్డి, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించి సైబర్ నేరాల పట్ల. అవగాహన కల్పించిన డి.ఎస్.పి సి.ఐ

### సైబర్ నేరాల పై అవగాహన ర్యాలీని ప్రారంభించిన డి.ఎస్.పి యు నాగరాజు

ప్రజాభూమి మార్కాపురం



ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేందుకు మార్కాపురం పట్టణంలోని స్థానిక కంభం సెంటర్ నుండి 250 ఆటో లతో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సబ్ డివిజన్ పోలీస్ అధికారి యు. నాగరాజు హాజరయ్యారు అనంతరం ర్యాలీని ప్రారంభించి మార్కాపురం పట్టణంలోని ప్రధాన రహదారి గుండా దోర్నాల బస్టాండ్ మీదుగా సెవెన్ హిల్స్ వరకు ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొందరు కేటుగాళ్లు ఫేక్ వెబ్సైట్లను, లింకులను ఓపెన్ చేసి నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఈమధ్య కాలంలో డివిజన్ పరిధిలోని ప్రతి కళాశాల, ప్రతి స్కూల్ లో కూడా ఈ సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ సైబర్ నేరాలు అనేవి విస్తృతంగా పెరిగాయని వీటి పట్ల అవగాహన అవసరమని తెలుపుతూ, డీఎస్పీ కొన్ని సూచనలు చేశారు. మీకు ప్రధానమంత్రి బీమా యోజన కింద లబ్ధి చేకూరిందని,మీ పేరు మీద లోన్ వచ్చిందని, మీ ఆధార్ అప్డేట్ చేయాలని, మీ అకౌంట్ కు పాస్వర్డ్ ఇవ్వాలని, డిజిటల్ పోలీసులమని పోలీస్ యూనిఫాంలో ఫోటోలు పంపించి మీ మీద కేసు నమోదు అయిందని బెదిరించి మీ దగ్గర నుండి డబ్బులు తీసుకునే ప్రయత్నం చేస్తారు. మీ ఫోన్ నెంబర్ హ్యాక్ చేసి సమాచారాన్ని తీసుకొని మిమ్మల్ని బ్లాక్ మెయిల్ చేస్తారని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురవుతే మీ దగ్గరలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు, పట్టణ ఎస్సై సైదుబాబు, డాక్టర్ రాజ మోహన్ రావు, రూరల్ ఎస్సై అంకమ్మరావు, పోలీస్ సిబ్బంది ఆటో యూనియన్ నాయకులు అందే నాసరయ్య ,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## అమ్ము చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శశికీర్తి కి ఘన సన్మానం..

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం ఇన్స్టాగ్రామ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమ్ము చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శశి కీర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ నటుడు, మాజీ డి ఆర్ యు సి సి మెంబర్ ముమ్మిడి నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం ఎన్ రెడ్డి మాట్లాడుతూ అమ్ము చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ట్రస్ట్ చైర్మన్ శశి కీర్తి ఉన్నతస్థానాలనుఅధిరోహించాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎం ఎన్ రెడ్డి, తిరు, ఆర్కే బాబు, లీలా, నాగమణి, ప్రకాష్, జూనియర్ నాగార్జున తోట రాఘవ బాలకృష్ణ,అన్వర్ హుస్సేన్, ఇన్స్టాగ్రామ్ ఫ్రెండ్స్ తదితరులు పాల్గొన్నారు..

## ఉద్దేశపూర్వకంగానే బియ్యపు మధుపై వేధింపులు

### ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే ఓర్వలేకే తప్పుడు కేసు:భూమన కరుణాకర్‌రెడ్డి ఫైర్

ప్రజాభూమి, తిరుపతి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం యథేచ్ఛగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను వేధిస్తోందని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడించారు. తిరుపతిలో మీడియా ప్రశ్నలకు బదులిచ్చిన ఆయన, ఆ దిశలోనే తమ పార్టీ నేత, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్‌రెడ్డిపై అక్రమంగా కేసు నమోదు చేశారని ఆక్షేపించారు. నియోజకవర్గంలో చాలా యాక్టివ్‌గా పని చేస్తూ, ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, వైఫల్యాలను ప్రశ్నిస్తున్న కారణంగానే, ఉద్దేశపూర్వకంగానే అధికారులను దుర్భాషలాడారని ఆరోపిస్తూ, ఆయనపై తప్పుడు కేసు బనాయించారని దుయ్యబట్టారు. శ్రీకాళహస్తిలో రివర్ బే వ్యూ రిసార్ట్ నిర్మాణంలో ఎలాంటి అతిక్రమణలు జరగకపోయినా, అధికారులు అక్రమంగా కూల్చివేతకు సిద్ధం కావడంతో, మాజీ ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి అడ్డుకున్నారని, అధికారుల తీరును ప్రశ్నించారని.. దీంతో తప్పుడు కేసు నమోదు చేశారని భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఆయనను అరెస్టు చేయడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

శ్రీకాళహస్తిలో నది కరకట్టను గతంలో ఎవరూ పట్టించుకోలేదని, కానీ గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్‌రెడ్డి, ఆలయానికి వచ్చే యాత్రికుల సౌకర్యం కోసం, కరకట్ట ఆధునికీకకరణ చేపట్టారని వెల్లడించారు.

రాష్ట్రంలో తమ పార్టీ వారిపై వేధింపుల పర్వం, ఒక్క శ్రీకాళహస్తికే పరిమితం కాలేదన్న వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, తమను ప్రశ్నిస్తున్న వారందరి పట్లా కూటమి ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తోందని గుర్తు చేశారు. విపక్ష పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారన్న, ఆయన ప్రజాస్వామ్యంలో ఇది సరైన విధానం కాదని స్పష్టం చేశారు.

## తిరుపతి నియోజకవర్గ సమస్యలపై పార్లమెంటు జీరో అవర్‌లో గళమెత్తిన ఎంపీ గురుమూర్తి

ప్రజాభూమి, తిరుపతి టౌన్ :



తిరుపతి నియోజకవర్గం పరిధిలోని వివిణ రైల్వే సమస్యలపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సోమవారం పార్లమెంటు జీరో అవర్ లో గళమెత్తారు. ఈ సందర్భంగా పలు రైల్వే సమస్యలను కేంద్ర ప్రభుత్వం దఅష్టికి తీసుకెళ్లారు. పెరుగుతున్న రైల్వే ట్రాఫిక్ దఅష్ట్యా రేణిగుంట–గూడూరు మధ్య మూడవ రైల్వే లైన్ నిర్మాణం కూడా అత్యవసరమని ఎంపీ తెలిపారు. ప్రస్తుతం ఉన్న రైల్వే మార్గాలపై భారం తగ్గించి, ప్రయాణం వేగవంతం చేసేందుకు ఈ కొత్త లైన్ ఎంతో అవసరమనే విషయాన్ని వివరించారు. అలాగే పూడి, ఏర్పేడు మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడం ద్వారా స్థానిక ప్రాంతాల మధ్య కనెక్టివిటీ మెరుగవుతుందని తెలిపారు. ఇది స్థానిక ఆర్థిక వనరుల్ని బలోపేతం చేయడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుందని ఈ లైన్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తెసుకోవాలని కోరారు. కోవిడ్–19 సమయంలో కొన్ని రైళ్ల స్టాపింగ్‌లను ఎత్తేశారని తిరిగి వాటిని పునరుద్ధరించాలని, అందులో భాగంగా వెందోడు, నాయుడుపేట, సూళ్లూరుపేట స్టేషన్లలో నిలిపివేసిన రైళ్ల స్టాపింగ్‌లను పునరుద్ధరించాలని అభ్యర్థించారు. తద్వారా ప్రయాణికులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని మంత్రికి ఎంపీ వివరించారు. తిరుపతి–నెల్లూరు, కడప మధ్య మెము సర్వీసులు అందించడం ద్వారా నిత్యం ప్రయాణించే వారికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. గూడూరు అంబేద్కర్ నగర్ వద్ద ఇరుకైన అండర్ పాస్ కారణంగా తీవ్ర రవాణా సమస్యలు ఎదురవుతున్నాయని .ఆ రోడ్లను విస్తరించడం ద్వారా ట్రాఫిక్ కష్టాలను తగ్గించవచ్చని వివరించారు. తిరుపతి, విశాఖపట్నం మధ్య వందే భారత్ స్లీపర్ రైలు సేవలను అందించడం ద్వారా యాత్రికులకు వేగవంతమైన ప్రయాణ సౌకర్యాలు లభిస్తాయని ఎంపీ తెలిపారు. అలాగే, తిరుపతి నుంచి వారణాసి – అయోధ్యకు కొత్త రైలు సర్వీసులు ప్రారంభించడం ద్వారా భక్తులు, యాత్రికులకు అద్భుతమైన రవాణా సౌకర్యాలను కల్పించొచ్చని గౌరవ సభ ద్వారా కేంద్ర రైల్వే మంత్రి దఅష్టికి ఎంపీ గురుమూర్తి తీసుకెళ్లారు. ఈ ప్రాజెక్టులపై తక్షణం దృష్టి సారించి వాటి అమలును వేగవంతం చేయాల్సిందిగా రైల్వేమంత్రికి తిరుపతి ఎంపీ విజ్ఞప్తి చేశారు.

## విశాఖ వేదికగా యథేచ్ఛగా రేషన్ బియ్యం రవాణా

**అక్రమ రవాణాలో అధికార పార్టీ ముఖ్యనేత బంధువు**

**బియ్యం అక్రమ రవాణాకు అధికార పార్టీ అండదండలు**

**వారి కనుసన్నల్లోనే విదేశాలకు బియ్యం ఎగుమతులు :మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఫైర్**

**విశాఖపట్నంలో చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ప్రెస్‌మీట్.**

**విశాఖలో మంత్రి తనిఖీ చేసిన బియ్యం చైనాకు ఎగుమతి**

**10,600 టన్నుల తరలింపులో టీడీపీ ముఖ్యులు**

**ఆ వివరాలు మంత్రి వెల్లడిస్తారా? మమ్మల్ని చెప్పమంటారా?.**

**ప్రజల దృష్టి మరల్చడానికే మా పార్టీపై నిందలు :ప్రెస్‌మీట్‌లో తేల్చి చెప్పిన కరణం ధర్మశ్రీ**

ప్రజా భూమి,విశాఖపట్నం:

విశాఖ పోర్టు వేదికగా రేషన్ బియ్యం అక్రమ తరలింపులో కూటమి నాయకుల హస్తం ఉందని వైయస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆరోపించారు. విశాఖలో మంత్రి నాదెండ్ల మనోహర్ విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ (వీసీటీపీఎల్)లో తనిఖీ చేసి పక్కనే ఉన్న రెండు వేర్‌హౌజ్‌లు ఎందుకు వదిలేశారని ఆయన ప్రశ్నించారు. అధికార పార్టీ ముఖ్యనేత బంధువుది కావడం వల్లే వాటిలో తనిఖీలు చేయలేదా అని నిలదీశారు. వెంటనే ఆ వేర్‌హౌజ్‌ల వివరాలు వెల్లడించాలని విశాఖలో మీడియాతో మాట్లాడిన కరణం ధర్మశ్రీ డిమాండ్ చేశారు.

కరణం ధర్మశ్రీ ప్రెస్‌మీట్ పాయింట్స్:

%–% కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ఆరు నెలల్లో ప్రజలను ఉద్ధరించింది శూన్యం. ప్రతి దానికీ గత ప్రభుత్వాన్నే నిందిస్తూ, తమ వైఫల్యాలు కప్పి పుచ్చుకునే



ప్రయత్నం చేస్తున్నారు. విశాఖ పోర్టు నుంచి రేషన్ బియ్యం అక్రమ రవాణా ఆరోపణలు.. కేవలం వైయస్సార్‌సీపీ మీద బురద చల్లడానికి చేస్తున్న దుష్ప్రచారం. నిజానికి ఈ విషయంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు యథేచ్ఛగా బియ్యం అక్రమ రవాణా చేస్తుంటే, వారు చెప్పినట్టు ఒక్కరి మీదనైనా ఉక్కుపాదం మోపారా?.

ఆరోజు కాకినాడ పోర్టుకి తనిఖీకి వెళ్లిన మంత్రి నాదెండ్ల మనోహర్, టీడీపీ మంత్రికి చెందిన షిప్‌ను తనిఖీ చేయకుండా ఎందుకు వదిలేశారు?. బియ్యం అక్రమ రవాణా చేసే వారి తాట తీస్తామన్న ఆయన మాటలన్నీ తాటాకు చప్పుల్లే. అవన్నీ కాలయాపన కోసం చేస్తున్న డ్రామాలే.

విశాఖ నుంచి అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే రేషన్ బియ్యం అక్రమంగా విదేశాలకు రవాణా చేస్తున్నట్లు నిరూపించడానికి మేము సిద్ధం. బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న టీడీపీకి అనుకూలమైన వ్యక్తుల వివరాలన్నీ మాకు తెలుసు.

అలాంటిది ప్రభుత్వం తన యంత్రాగంతో విచారణ జరిపించి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?.

విశాఖపట్నం పోర్టు అథారిటీ (వీపీఏ)కు అనుబంధంగా విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ (వీసీటీపీఎల్) పని చేస్తోంది. ఇక్కడి నుంచే వివిధ దేశాలకు ఎగుమతి దిగుమతులు జరుగుతుంటాయి.

కంటైనర్ కార్గోకు సంబంధించి కంటైనర్ ఫ్రీట్ స్టేషన్లు (సీఎఫ్ఎస్) ఉంటాయి. ఈనెల 9న మంత్రి నాదెండ్ల సీఎఫ్ఎస్‌లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్కడి బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిందని, అందుకే వెంటనే దాన్ని సీజ్ చేయాలని ఆదేశించారు.

%–% కానీ పక్కనే ఉన్నమరో రెండు వేర్‌హౌజ్‌లను మాత్రం పట్టించుకోకుండా వదిలేశారు. నిజానికి అక్కడే కోట్ల విలువైన వేల టన్నుల రేషన్ బియ్యం ఉంది. ఆ విషయం తెలిసే, మంత్రి అక్కడికి వెళ్లలేదు.

బ్రోకర్ సంస్థలతో కుమ్మక్కై , అది పీడీఎస్ బియ్యం అని తెలిసినా తనిఖీ చేయకుండా వెళ్లపోయారు. దీని వల్ల బియ్యం అక్రమ రవాణాకు ప్రభుత్వ పెద్దలే కవచంలా దగ్గరుండి ప్రోత్సహిస్తున్నట్టు అర్థమైపోతోంది.

బియ్యం అక్రమ రవాణాలో మంత్రి సామాజికవర్గానికి చెందిన వ్యక్తి విశాఖలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన ద్వారా రేషన్ బియ్యాన్ని సీఎఫ్ఎస్‌కి పంపించి యథేచ్ఛగా కంటైనర్లు దేశం దాటిస్తున్నారు.

టీడీపీ సానుభూతిపరుడిగా ఉండి షిప్పింగ్ వ్యవస్థను శాసించే స్థాయిలో ఉన్న ఆ వ్యక్తి ఇప్పటికే 60 కంటైనర్లలో బియ్యం తరలించగా, మరో 110 టన్నులు తరలిస్తున్నారు. మొత్తం 10,600 టన్నుల బియ్యం దేశం దాటిస్తున్నారు. మరో వారంలో 90 కంటైనర్లలో బియ్యం తరలించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

%–% కాగా, ఈనెల 9న 483 టన్నుల బియ్యాన్ని సీజ్ చేయాలని ఆదేశించిన మంత్రి, 48 గంటల్లో దానికి సంబంధించిన డాక్యుమెంట్లు, బిల్లులు సమర్పించాలని కోరినా, ఇప్పటికీ దానిపై ఎలాంటి స్పందన లేదు.

ఇంత అడ్డగోలుగా బియ్యం అక్రమ తరలిస్తున్న విషయం మాలాంటి వారికే తెలుస్తున్నప్పుడు మంత్రిగా అధికారం చెలాయిస్తున్న వ్యక్తికి ఎందుకు తెలియడం లేదు?. వేల కోట్ల విలువ చేసే బియ్యం మీ కనుసన్నల్లో విదేశాలకు అక్రమంగా తరలిపోతుంటే మామీద ఆరోపణలు చేయడం సబబేనా?.

ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రేషన్ బియ్యం అక్రమ తరలింపును అడ్డుకోవాలని మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కోరారు.

# గోశాల లో 41అడుగుల గోమాత విగ్రహ ఏర్పాటు

## గోవులను సంరక్షించేందుకు దాతలు సహకారం అందించండి డాక్టర్ గజల్ శ్రీనివాస్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట ఏకశిలా నగరం కొత్త మాధవరం ఆవుల మారెమ్మ గుట్టపై వెలసిన పెనుసిల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గోశాల ట్రస్ట్ ఫౌండేషన్ చైర్మన్ రేవూరి వెంకట నరసింహస్వామి ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా దిగ్విజయంగా నిర్వహించబడుతున్న గోశాల భక్తి భావం దైవచింతన కలిగి ప్రతినిత్యం పూజలతో నిమగ్నమై ఉన్నారు ఈ గోశాలకు విచ్చేసిన డాక్టర్ గజల్ శ్రీను వాస్ తన వంతు సహకారంగా 41 అడుగుల గోమాత విగ్రహాన్ని దేశంలో ఎక్కడా లేనివిధంగా నిర్మిస్తానని అలాగే గోవులు వర్షానికి తడవకుండా ఉండేందుకు షెడ్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసేందుకు దాతలు ధన రూపం, వస్తురూపం కానీ, దాన్య రూపం కానీ, సహాయం అందించి గోషాలను మరింత అభివృద్ధి చెందేందుకు తమ వంతు కృషి చేయాలని ట్రస్ట్ చైర్మన్ వెంకటనరసింహస్వామి తెలియజేశారు దాతలు విరాళాలు అందజేయాలని కోరారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం

## ఏర్పాటుచేసిన మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల:





వివేకానంద వృద్ధాశ్రమం నందు డాక్టర్ ఎస్ వి వి ప్రసాద్ 17వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఎస్ వి వి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ ఎస్. కళ్యాణ చక్రవర్తి వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్త ప్రతినిధులు మాట్లాడుతూ డాక్టర్ ప్రసాద్ పోరుమామిళ్ల పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రజల మన్నలను పొందారు అని కొనియాడారు. వైద్య సేవలతో పాటు పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ గా పోరుమామిళ్ల పట్టణ ప్రజలకు ఎన్నో సేవలు అందించారన్నారు. డాక్టర్ ప్రసాద్ మరణాంతరం ఆయన కుమారుడు మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఎస్ వి వి చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించి ట్రస్టు ద్వారా అనాధలకు, పేద విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు సమస్త సభ్యులు శ్రీధర్, మద్దిలేటి, వెంకటసుబ్బయ్య, నాని, సతీష్, శ్రీధర్, ధర్మేంద్ర, పాల్గొన్నారు.

# గల్లంతైన యువకుడు మృదేహం లభ్యం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని అంబకపల్లె కు వెళ్లే రహదారిలో ఉన్న కాలువలో వేముల మండలం గ్రామానికి చెందిన రామాంజనేయులు ఆదివారం గల్లంతయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న పులి వెందుల అర్బన్ సీఐ నరసింహులు ఆధ్వర్యంలో పోలీసులు, ఫైర్ స్టేషన్ సిబ్బంది కలిసి సోమవారం ఉదయం గాలింపు చర్యలు చేపట్టారు. సుమారు రెండు గంటలపాటు గాలింపు చర్యలు చేపట్టిన అనంతరం రామాంజనేయులు మృదేహాన్ని కనుగొన్నారు. మృతునికి భార్య లక్ష్మీనారాయణమ్మ ఇద్దరు కుమారులు ఉన్నారు. రామాంజనేయులు పులివెందుల పట్టణంలోని ఎర్రగుడి పాలెం లో నాలుగు సంవత్సరాలుగా నివసిస్తున్నాడు. ఆయ న యూసీఐఎల్ లోని పనిచేస్తూ తమ కుటుంబా న్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో కుటుంబం పెద్దదిక్కు కోల్పోవడంతో భార్య పిల్లలు బోరున వినిపిస్తున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరసింహులు తెలిపారు.

# వైసిపికిబిగ్‌షాక్!- టిడిపిలోకి ఏడుగురు కార్పొరేటర్లు

## - వైఎస్ అవినాష్‌రెడ్డితో చర్చలు విఫలం

## -నేడు చంద్రబాబు సమక్షంలో కండువా?!

ప్రజాభూమి, కడప

వైసిపికి బిగ్‌షాక్ తగలనుంది. కడప కార్పొరేషన్‌కు చెందిన ఏడుగురు వైసిపి కార్పొరేటర్లు టిడిపిలో చేరనున్నారు. ఈమేరకు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కార్పొరేటర్లతో జరిపిన చర్చలు విఫలమైనట్లు తెలిసింది. ఈనేపథ్యంలో కడప నగరం తూర్పు, ఉత్తర ప్రాంతానికి చెందిన ఏడుగురు పెత్తందారి సామాజికవర్గానికి చెందిన కార్పొరేటర్లు సోమవారం విజయవాడకు వెళ్లి ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే శంకరాపురం ప్రాంతానికి చెందిన ఒక కార్పొరేటరు టిడిపిలో చేరిన సంగతి తెలిసిందే. ఈలెక్కన టిడిపిలోకి వెళ్లిన కార్పొరేటర్ల సంఖ్య ఎనిమిదికి చేరినట్లు తెలుస్తోంది. రాబోయే రోజుల్లో జంప్‌జిలానీల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ప్రమాదంలో స్వేచ్ఛ, సామాజిక న్యాయం

ప్రజాభూమి, కడప

దేశం ఫాసిజానికి దగ్గరవుతోందని, అభ్యుదయవాదులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రముఖ విశ్రాంత అధ్యాపకులు, పౌరహక్కుల వేత్త హరగోపాల్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన కడప నగరంలోని హరిత్ హోటల్‌లో వామపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది బొగ్గుల గుర్రప్ప అధ్యక్షతన నిర్వహించిన 'ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా స్మృతి..చట్టం అందరికీ సమానమేనా ' అంశంపై ప్రధాన వక్తగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం ప్రమాదంలో పడ్డాయన్నారు. రాజ్య స్వభావం మారేకొద్దీ పోరాటాలు పెరుగుతాయనే సంగతిని గుర్తించుకోవాలన్నారు. నిరాధారమైన ఆరోపణలతో ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబాను పదేళ్లపాటు జైలులో పెట్టి, ఆయన విలువైన సమయాన్ని బలి తీసుకున్నారని విమర్శించారు. విశ్వవిద్యాలయ, న్యాయ వ్యవస్థ, జైలు వ్యవస్థల వైఫల్యం కారణంగా జి.ఎన్ మృతి చెందారన్నారు. తెలంగాణాలోని ములుగు కేసులో నిరాధార మైన ఆరోపణలతో 150 పేర్లు చేర్చారన్నారు. అప్పటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తే తనతో సహా ఆరుగురు న్యాయవాదులను తొలగించి, మిగిలిన వారిని కేసులో ఉంచారన్నారు. వీరిలో బాంబే హైకోర్టు జడ్జి సురేష్ పేరును మూడు చోట్ల చేర్చారని, అప్పటికే ఆయన చనిపోయార వాపోయారు. ప్రొఫెసర్ జిఎన్‌ను విడుదల కావడం, మరుసటి రోజు అరెస్టు చేయడం, ఆర్ణబ్‌గోస్వామి ఉదయం అరెస్టు, సాయంత్రం బెయిల్ ఇవ్వడాన్ని చూస్తే దేశంలో చట్టం అందరికీ సమానమే ఎలా అవుతుందో ఆలోచించుకోవాలన్నారు. రాజ్యాంగాన్ని పాలకులే బద్దలు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిఎన్ శారీరక వైకల్యంతోపాటు, సామాజిక రుగ్మతలపైన చివరి శ్వాస వరకు అలుపెరుగని పోరాటం చేశారని, ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి కంకణం కట్టుకోవాలని చెప్పారు. అర్బన్‌నక్సల్స్ పేర్ల జాబితాలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ చేర్చడం పాలకుల వైఖరి తేటతెల్లమైందని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ మాట్లాడుతూ ఇటీవల ఢిల్లీలో మణిపూర్‌కు చెందిన ఎనిమిది మంది బిజెపి కుకీ ఎమ్మెల్యేలు నిరసన ర్యాలీ నిర్వహించడం పరిస్థితి తీవ్రతకు అద్ధం పడుతోందన్నారు. ప్రొఫెసర్ జిఎన్‌కు రెండు సార్లు బెయిల్ వచ్చినప్పటికీ, వెంటనే అరెస్టు చేయడం దేనికి సంకేతమో ఆలోచించాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, బుద్ధిస్ట్ కల్చరల్ సొసైటీ నాయకులు కుళాయిస్వామిరెడ్డి, ప్రముఖ వైద్య నిపు ణులు ఓబుల్‌రెడ్డి, రాజావెంగల్‌రెడ్డి మహేశ్వరరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు ఎల్‌ఐసి యూనియన్ నాయకులు రఘునాధరెడ్డి, రామ్మో హన్, శ్రీనివాసులరెడ్డి, వందలాది మంది మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిల చెల్లింపులు ఎపుడుఎస్టీయు కలసపాడు మండలశాఖ

ప్రజాభూమి పోరుమామిళ్ల:




ఉద్యోగ, ఉపాధ్యాయులు అత్యవసరాల నిమిత్తం పొదుపు చేసుకున్న సొమ్మును చెల్లించకుండా నెలలు, సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంచడం అన్యాయమని ఎస్టీయు అధ్యక్షుడు సి. వెంకటరెడ్డి, ప్రధానకార్యదర్శి బి.ఎస్వీ. ప్రసాద్ లు పేర్కొన్నారు. పిఎఫ్,ఎపిజిఎల్ఐ,సరెండర్ లీవ్,మెడికల్ రీయంబర్స్ మెంట్,ఆయాల జీతాలు, వంటఏజన్సీలు తదితర బిల్లుల చెల్లింపులో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ, కలసపాడులో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ జీతాల నుండి ప్రతి నెలా మినహాయించి, వారి ఖాతాల యందు పొదుపు చేసుకున్న సొమ్మును తీసుకోవాలన్నా కూడా,నెలలు సంవత్సరాల తరబడి ఎదురు చూసి, ఇబ్బందులకు గురవడం ఈ మధ్య కాలంలోనే చూస్తున్నామన్నారు. సకాలంలో డబ్బులు అందక వివాహాలు లాంటి అత్యవసర కార్యక్రమాలను కూడా వాయిదా వేసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. పి.ఆర్.సి మరియు డి.ఎ బకాయిల చెల్లింపులపై స్పష్టత ఇవ్వకపోవడం సరికాదన్నారు. బడులు తెరిచి ఏడు నెలలు కావస్తున్నా ఇంతవరకు పాఠశాలల్లో పనిచేసే ఆయాలకు జీతాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. మధ్యాహ్నభోజన పథకానికి నాణ్యమైన సన్నబియ్యం సరఫరా చెసి, వంటఛార్జీలు పెంచినపుడే పిల్లలకు నాణ్యమైన భోజనం అందుతుందన్నారు. నిరుపయోగమైన హెల్త్ కార్డులు పనిచేయక, వైద్య ఖర్చుల నిమిత్తం అప్పులు చేసి,చెల్లించిన మెడికల్ రీయంబర్స్ మెంట్ బిల్లులకు మోక్షం కలిగించాలన్నారు. పెన్షనర్లు తమ పెన్షనరీ ఆర్థిక ప్రయోజనాల కోసం నెలల తరబడి కళ్లు కాయలు కాసేలా వేచి చూడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇచ్చిన హామీ మేరకు సి.పి.ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను ప్రవేశపెట్టకుండా జిపియస్, యుపియస్ లతో కాలయాపన చేసి,చివరకు ఉద్యోగులను మోసం చేయడమేనన్నారు. ఓపియస్ తప్ప జిపిఎస్ లాంటి ఏ ప్రత్యామ్నయాన్ని అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. కెజిబివి ఉద్యోగులను రెగ్యులర్ చేసి, ఎంటిఎస్ వర్తింపజేయాలన్నారు. ఈ నెలాఖరులోగా పెండింగ్ బిల్లులను చెల్లించకపోతే ఉద్యమ కార్యాచరణకు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శేఖర్ బాబు,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్వీ. సత్య నారాయణ,జిల్లా మహిళా కమిటీ కన్వీనర్ పి.జె.పి.కవిత, జిల్లా కమిటీ సభ్యుడు ఎన్.శివారెడ్డి, మండలశాఖ ఆర్థికకార్యదర్శి కె.బాలచెన్నయ్య, జిల్లాకౌన్సిలర్ బాలరాజు నాయక్,సీనియర్ నాయకుడు కె.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# దోమలు నివారణ కొరకు ఎ.సి.యం. పిచికారి : సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామములోని సుంకులమ్మ పేట లో దోమలు నివారణ కొరకు ఎ.సి.యం. పిచికారి చేసి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ల్యాబ్ రేటరీ తనిఖీ చేయడమైనది. ల్యాబ్ టెక్నీషియన్ నరేష్ ను ఈ నెలలో ఏమైనా మలేరియా డెంగ్యూ కేసులు నమోదు అయినాయా అని వివరాలు తెలుసుకోవడమైనది. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య కార్యకర్త తప్పనిసరిగా ప్రతి గ్రామాన్ని ప్రతి ఇంటిని సంద ర్శించి జ్వరాల సర్వే, లార్వా సర్వే నిర్వహించి ప్రజలకు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకోవాలని ఒకవేళ ఎవరికైనా జ్వరం ఉన్నట్లయితే మలేరియా, డెంగ్యూ పరీక్ష లు నిర్వహించాలని, మలేరియా కానీ డెంగ్యూ కానీ నిర్ధారణ అయితే వెంటనే సంబంధిత సూపర్వైజర్ కు మరియు వైద్యాధికారికి తెలియ జేయాలని, ఆరోగ్య కార్యకర్తలకు తెలియజేయడ మైనది. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో ప్రతి ఇంటిని సందర్శించి నీటి నిల్వలలో ఏమైనా లార్వా ఉన్నట్లయితే తొలగించడం కానీ లేక అబేట్ పిచికారి చేయాలని సిద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య విస్తరణ అధికారి సతీష్ కుమార్, ఆరోగ్య కార్యకర్తలు సువార్త, నిర్మల ఆశా కార్యకర్త శివ లక్ష్మి పాల్గొన్నారు.

# పులివెందుల లో గెలుపు ఒక కొత్త మైలురాయి- కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



పులివెందుల నియోజకవర్గంలో జరిగిన నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం కావడం పట్ల కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన వేంపల్లి లోని తన కార్యాలయంలో మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం పాటుపడే వ్యక్తి ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న గొప్ప నాయకుడు పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి అని కొనియాడారు. పులివెందుల నియోజకవర్గం లో 32 సాగునీటి సంఘాల ఎన్నికలు జరుగగా 32 సాగునీటి సంఘాలు ఏకగ్రీవం కావడం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే ఒక పెద్ద చరిత్ర అని అన్నారు. పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి ఒక గొప్ప నాయకుడు అని, ఆయన ఇంచార్జ్ గా ఉన్న పులివెందులలో ఏకగ్రీవం కావడం ఆయన మంచి నాయకత్వ లక్షణానికి నిదర్శనమని అన్నారు. ఈ విజయం పులివెందులలో టిడిపి పార్టీ కి మరింత బలం చేకూరిందని అన్నారు. ఈ విజయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక కొత్త మైలురాయి గా నిలిచిపోతుందని అన్నారు. పులివెందుల ప్రాంతంలో అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్క రైతు ఎలక్షన్ లలో ఏకగ్రీవానికి మద్దతు తెలిపారని అన్నారు. రైతుల అభ్యర్థనలను, నీటి సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వం మార్గదర్శకంగా పని చేస్తుందని తెలిపారు. అన్ని ప్రాంతాల లోను రైతులకు సహాయం అందించేందుకు టిడిపి పార్టీ మరింత నిబద్ధతతో ముందుకు సాగుతుందని తెలిపారు. బీటెక్ రవి నాయకత్వం, అనుభవం, ప్రజల పట్ల గౌరవం, ఆప్యాయతకు ఉన్న గట్టి నమ్మకం కారణంగా పులివెందుల నియోజకవర్గం లో ఏకగ్రీవంగా విజయం సాధించడం జరిగిందని తెలిపారు. ఈ విజయం మరిన్ని విజయాలకు దారి తీస్తుందని అన్నారు. గత జగన్ ప్రభుత్వం లో రైతులకు చేసిందేమి లేదని మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం రైతు ప్రభుత్వమని అన్నారు. గతంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి దక్కుతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో పాములూరు చంటి, వార్డు సభ్యులు కంతూరి వెంకటేష్, శివకృష్ణా రెడ్డి, ఆదిత్యా రెడ్డి, నల్లమేకల రామాంజ నేయులు, హరి కుమార్ రెడ్డి, సుదర్శన్, రాహుల్, నాగేష్ రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇక నుంచి "అనంత" నగరంలో ట్రాఫిక్ నిబంధనలు కఠినతరం

- రాష్ట్ర హైకోర్టు సూచనలతో అమలు
- జిల్లా ఎస్పీ ఆదేశాలతో రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై మరింత గట్టి చర్యలు
- అనంతపురం డీఎస్పీ వి. శ్రీనివాసరావు

ప్రజాభూమి, అనంతపురము




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు సూచనల మేరకు ఇక నుండీ అనంతపురం నగరంలో ట్రాఫిక్ నిబంధనలు కఠినతరంగా ఉంటాయని డీఎస్పీ వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం అనంతపురం సబ్ డివిజన్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో రోడ్డు ప్రమాదాల నియంత్రణే ధ్యేయంగా రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి ఉల్లంఘనలపై చర్యలు చేపట్టామన్నారు. ఇక నుంచి కూడా అవే నిబంధనలను మరింత కఠినతరం చేయబోతున్నామన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల ఆర్ సి లు, త్రిబుల్ రైడింగ్, రాంగ్ పార్కింగ్, ఆటోల ఓవర్లోడింగ్, డ్రంకన్ డ్రైవ్, ఆపోజిట్ డ్రైవింగ్, నంబర్ లెస్ వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్, రేసింగ్ లపై దృష్టి పెడతామన్నారు. ముఖ్యంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపితే ఆ తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఉల్లంఘనదారులపై భారీగా జరిమానాలు విధిస్తామన్నారు. అంతేకాకుండా... ఉల్లంఘనలకు పాల్పడిన సదరు వాహనాలను ఆర్టీఏ విభాగం వారికి పంపుతామన్నారు. ప్రజలు పోలీసులతో సహకరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, ఆర్ సి లు లేకుండా వాహనాలలో తిరగరాదని సూచించారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ పార్కింగ్ లకు దూరంగా ఉండాలన్నారు. ఓవర్ లోడ్ తో ఆటోలలో ప్రయాణీకులను తరలించరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. నంబర్ లేని వాహనాలలో వెళ్లడం, ఆపోజిట్ రూట్ లో పోవడం, ర్యాష్ డ్రైవింగ్ , రేసింగ్ లు నిషేధమన్నారు.

# కడప ఉక్కుపై కపట నాటకం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాం భూపాల్

ప్రజాభూమి, కడప



రాయలసీమ డిక్లరేషన్ పేరుతో నాటకాలాడిన బిజెపి రాయ లసీమ ద్రోహిగా మారిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాం భూపాల్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు హామీ అమలు విషయంలో సెయిల్, నాణ్యత పేర్లతో కపట నాటకం ఆడుతోందన్నారు. కేంద్రబడ్జెట్‌లోనూ ఎటువంటి కేటాయింపులు చేయ కుండా చోద్యం చూస్తోందని విమర్శించారు. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం టిడిపి మద్దతుతోనే కొనసాగుతోందని, ఇటువంటి సమయంలో టిడిపి, జనసేన పార్టీలు కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు హామీ పట్ల స్పష్టత రాబట్టుకోవాలన్నారు. ఇటీవల కేంద్రమంత్రి కుమారస్వామి పరిశీలనలో లేదని చెబితే ఎటువంటి నిరసన వ్యక్తం చేయని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయో చెప్పాల్సి ఉందన్నారు. రాష్ట్రం లోని పరిస్థితులను ఆసరా చేసుకుని కేంద్రం ఇష్టానుసారంగా వ్యవ హరిస్తోందని విమర్శించారు. గత ఎన్డీయే ప్రభుత్వంతో టిడిపికి బంధం తెగగానే చెరో వైఖరితో సీమను మోసం చేశాయన్నారు. బిజెపి నాణ్యత, ఫీజుబిలిటీ పేరుతో, టిడిపి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్‌ను నిరాహారదీక్షకు పురమాయించి నాటకాలు ఆడాయన్నారు. ప్రస్తుతం ఎంపీ సిఎం రమేష్ బిజెపిలో ఉంటూ ఎందుకు నోరు మెదపడం లేదని నిలదీశారు. వలసలు, రోడ్డుప్రమాదాలు, వ్యవసాయ కూలీలు, కరువు కాటకాలతో దేశంలోనే వెనుక ప్రాంతమైన రాయల సీమలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయ దానికి 14 ఏళ్లు తీసుకుంటాయా అంటూ ఉద్వేగంతో ప్రసంగి ంచారు. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశంపై టిడిపి, జనసేన స్పష్టమైన వైఖ రులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి ఒకటి, రెండు, మూడు తేదీల్లో నెల్లూరు జిల్లాలో నిర్వహించనున్న సిపిఎం రాష్ట్ర మహాసభల్లో కడప ఉక్కు ఉద్యమంపై స్పష్టత ఇస్తామని తెలిపారు. ప్రతిపక్ష స్థానంలో ఉన్న వైసిపి నిబద్ధ తతో కూడిన రాజకీయాలు చేయాలన్నారు. కాంక్రీట్‌గా వ్యవహరి ంచాల్సి ఉందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, రామ్మోహన్, మనోహర్, అన్వేష్, కామనూరు శ్రీనివా సులరెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

## ఫీజుతో సంబంధం లేకుండా డిగ్రీ విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వాలి

-వేధిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి
-ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కళాశాల ఫీజులతో సంబంధం లేకుండా డిగ్రీ విద్యార్థులకు హాల్ టికెట్ లు అందజేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డిమాండ్ చేశారు. సోమవారం కళాశాలల యాజమాన్యాల తీరుకు నిరసనగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా డిగ్రీ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు మొదటి సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నాయన్నారు. డిగ్రీ విద్యార్థులకు పరీక్ష రాయడానికి హాల్ టికెట్ ఇవ్వాలంటే కళాశాల ఫీజులు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థులకు యాజమాన్యాలు వేధిస్తున్నాయని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ ను కళాశాల యాజమాన్యాల ఖాతాల్లోకి వేస్తామని జీవో ఇచ్చి ప్రకటించినా విద్యార్థులకు ఫీజులు కట్టమని ఇబ్బందులు గురి చేయడం తగదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ డిగ్రీ కళాశాల పైన యూనివర్సిటీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం గా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ నాయకులు దిలీప్, అజయ్, సురేష్, నరేష్, సాగర్, హరి తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి గుర్తు తెలియని మహిళ మృతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం గుర్తు తెలియని మహిళ (40) రైలు కిందపడి మృతి చెందినట్లు రైల్వే ఎస్సై బాలాజీ నాయక్ తెలిపారు. అందిన సమాచారం మేరకు సంఘటన స్థలాన్ని సందర్శించగా అక్కడ మృతురాలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదన్నారు. మృతురాలి ఆనవాళ్లు తెలిసిన వ్యక్తులు ఎవరైనా హిందూపురం రైల్వే పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని ఎస్సై తెలిపారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## నేటి నుండి అంగన్వాడీ కేంద్రాల్లో మొబైల్ ఆధార్ కేంద్రాలు

-నవీకరణపై అవగాహన కల్పించాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నుండి హిందూపురం రూరల్ మండలంలో ని అంగన్వాడి కేంద్రాల్లో మొబైల్ ఆధార్ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతి తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో తప్పనిసరిగా ఆధార్ కార్డుల నవీనీకరణకు చర్యలు తీసుకోవాలని ఆయా సచివాలయ కార్యదర్శులకు ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ నెల 17, 26 వ తేదీల్లో చలివెందల, 18 , 27వ తేదీల్లో మలుగూరు, 19, 28వ తేదీల్లో కగ్గల్లు, 20వ తేదీన బాలంపల్లిలో మొబైల్ ఆధార్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయన్నారు. అదే విధంగా 19, 26వ తేదీలలో బేవినహళ్ళి, కొటిపి, 20వ తేదీన పూలకుంట, 27న కిరికెర-1, కిరికెర-3, 28న కిరికెర-2, 17, 26వ తేదీలలో చౌళూరు-1, 18, 27వ తేదీలలో తూమ కుంట పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనికి తోడు 19, 28వ తేదీలలో సంతేబిదనూరు, చౌళూరు-2 పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో ఆధార్ సెంటర్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అవకాశాన్ని ఆయా సచివాలయ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సరస్వతి కోరారు. ఈ విషయమై ఆయా సచివాలయ పరిధిలోని కార్యదర్శులు ప్రజలకు దండోరా ద్వారా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు.

## అక్రమ కొళాయి కనెక్షన్ల పై స్పెషల్ డ్రైవ్..!

-మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టి

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం మున్సిపాలిటీలో ఇబ్బడి, ముబ్బడిగా ఉన్న అక్రమ కొళాయి కనెక్షన్లను గుర్తించేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే అధికారికంగా ఉన్న కొళాయి కనెక్షన్ల నుండి లక్షలాది రూపాయల బకాయిలు పేరుకుపోవడంతో వాటిని సైతం వసూలు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణలను సిద్ధం చేశారు. ఇందులో భాగంగా తొలుత అక్రమ కొళాయి కనెక్షన్లను గుర్తించి వాటిని తొలగించడంతోపాటు, మొండి బకాయి దారులకు నోటీసులు జారీచేస్తూ వసూలు పై దృష్టి సారించారు. మున్సిపల్ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లి లో సోమవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ఎనిమిది అక్రమ కొళాయి కనెక్షన్ ను గుర్తించారు. మున్సిపల్ ఇంజనీర్ బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఆయా ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గుర్తించిన ఎనిమిది అక్రమ కొళాయి కనెక్షన్లను వెను వెంటనే తొలగించారు. మున్సిపాలిటీ అనుమతి లేకుండా కొళాయి కనెక్షన్లు ఉంటే శాఖపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అపరాధ రుసుము విధించడం జరుగుతుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లోనూ అక్రమ కొళాయి కనెక్షన్లను గుర్తించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు మున్సిపల్ ఇంజనీర్ బాలసుబ్రమణ్యం తెలిపారు. అదేవిధంగా పేరుకుపోయిన మొండి బకాయిలను సైతం వసూలు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా కొందరు మున్సిపల్ కిందిస్థాయి సిబ్బంది, కొందరు రాజకీయ నాయకుల పలుకుబడితో అక్రమ కొళాయి కనెక్షన్లను పొందినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తే అక్రమ కొళాయి కనెక్షన్లు బయటపడటంతో పాటు మొండి బకాయిల వసూలు ద్వారా కోట్లాది రూపాయలు మున్సిపాలిటీకి ఆదాయం చేకూరుతుంది.

## అన్నమ్మ దేవతకు ఘన స్వాగతం పలికిన చైర్మన్ రమానందన్.

ముత్తయిదువులకు గాజులు, పసుపు, కుంకుమ పంపిణీ.

ప్రజా భూమి, లేపాక్షి:





బెంగళూరు గ్రామ దేవత అన్నమ్మ దేవిని మండల పరిధిలోని చోళసముద్రం గ్రామానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా చోళసముద్రం టోల్గేట్ వద్ద బలిదాన కార్యక్రమాన్ని నిర్వహించి ఊరేగింపుగా చౌడేశ్వరి ఆలయ ప్రాంగణానికి తీసుకువచ్చారు. భక్తులు అమ్మవారికి టెంకాయలను సమర్పిస్తూ భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమ్మ మాతకు జేజేలు పలుకుతూ ఊరేగింపు కొనసాగించారు. అన్నమ్మ దేవతను చౌడేశ్వరి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై కూర్చుండబెట్టారు. ఈ సందర్భంగా చౌడేశ్వరి అమ్మవారికి, అన్నమ్మ దేవతకు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చోళ సముద్రం రమానందన్, ఆయన సతీమణి రాత్రి అన్నమ్మ దేవతకు కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ధూప దీప నైవేద్యాలను అమ్మ వారికి అర్పించారు. చోళ సముద్రం గ్రామ ముత్తైదువులకు కుంకుమ, పసుపు, గాజులను అందజేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ మాట్లాడుతూ, నేటి సమాజంలో యువతలో భక్తి భావాలను పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత సక్రమ మార్గంలో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చెడు అలవాట్లను విడనాడాలన్నారు. ఇవి యువతలో భక్తి తత్వం పెంపొందించినప్పుడే సాధ్యమవు తుందని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే గత ఏడాది శివరాత్రి ఉత్సవాలు, దసరా ఉత్సవాలతో పాటు నేడు అన్నమ్మ దేవతను బెంగళూరు నుండి చోళ సముద్రం తీసుకురావడం జరిగిందన్నారు. అన్నమ్మ దేవతకు మూడు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మరో మూడు రోజులపాటు అన్నమ్మ దేవి చౌడేశ్వరి మాతకు గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని రమానందన్ పేర్కొన్నారు

## కల్లు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

-అధిక ధరలకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సంబంధిత అధికారులు కల్లు దుకాణాల లో ఆకస్మిక తనిఖీలు కల్లు దుకాణాల లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు స్థానిక ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. ఎక్సైజ్, ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ జి.మునిస్వామి, జిల్లా ఎక్సైజ్ అధికారి గోవింద్ నాయక్, పుట్టపర్తి ఏ.ఈ.ఎస్ నరసింహ ఆదేశాల మేరకు హిందూపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లేపాక్షి, చోళ సముద్రం, చిలమత్తూరు మండలాలలో కల్లు దుకాణాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కల్లు దుకాణాల్లో కల్లు శాంపిల్స్ తీసుకుని సదరు కల్లును ఒక గాజు గొట్టపు పరీక్ష నాళిక లోకి బాగా కలిపినా కల్లును 0.08 ఎం. ఎల్. పరిమాణంలో తీసుకొని దానికి సోడియం హైడ్రాక్సిడ్ గుళికలు,పెరిడిన్ ద్రావణం తీసుకొని పరీక్ష నాళికను కొవ్వొత్తి సహాయంతో వేడి చేయగా ఎటువంటి రంగు మారలేదన్నారు. ఇంకా ఏమైనా మత్తు పదార్థాలను కలిపినారనే అనుమానంతో సేకరించిన శాంపిల్స్ ను పరీక్ష నిమిత్తం చిత్తూరు కెమికల్ ల్యాబో రేటరికి పంపుతున్నట్లు సీఐ తెలిపారు. పరీక్షల్లో మత్తు పదార్థాలను కలిపినట్లు తేలితే లైసెన్స్ రద్దుతో పాటుగా, పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కాగా హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మద్యం దుకాణంలలో ఎం.ఆర్.పి ధరలకు మాత్రమే మద్యం విక్రయించాలని, తప్పనిసరిగా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటించాలన్నారు. లేనిపక్షంలో కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ స్పష్టం చేశారు. అధిక ధరలకు మద్యం విక్రయించినా, బెల్టు షాపులకు మద్యం సరఫరా చేసినా మొదటి కేసు కింద రూ. ఐదు లక్షలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రెండోసారి తనిఖీల్లో పట్టుబడితే సంబంధిత దుకాణం లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని సి.ఐ. స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ ఫరూక్, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, రమణ, సతీష్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు ఆంజనేయులు,సుధాకరెడ్డి, శివ కుమార్, రవీంద్ర, కుమార్, రంగధామ, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నట్లు సీఐ వివరించారు.

## ఉచిత పశుగర్భకోశ చికిత్స శిబిరం

ప్రజాభూమి, ముదిగుబ్బ





ముదిగుబ్బ మండల పరిధిలోని యాకర కుంటపల్లిలో సోమవారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పసుగర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. జిల్లా పశు గణాభివృద్ధి కార్యనిర్వాహణాధికారి, డిప్యూటీ డైరెక్టర్ డా.సుధాకర్ పశువులను పరీక్షించి పశువులలో చూడి నిర్ధారణ, తిరిగి ఎదకు వస్తూ కట్టకుండా నిలిచిపోయినవి, పూర్తిగా ఎదకు రానిలాంటి సుమారు 32 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు.

నట్టల నివారణ మందులు 35 వాటికి తాపారు, పలు సాధారణ పశువులను పరీక్షించి వాటికి తగువైద్యం అందించి పాడి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా పాడి పశువులలో మంచి కట్టు శాతం రావటానికి ఆఖరు దశలో ఉన్నపుడు కృత్రిమ గర్భధారణ వల్ల మాత్రమే చూడి నిలుస్తుందని వివరించారు. సుమారు 10-15 ఎద లక్షణాలు ఉన్నప్పటికీ 2, 3 చూపినా ఆపశువు ఎదలో ఉందని రైతు తెలుసుకోవాల్లన్నారు. స్థానికంగా విరివిగా లభ్యమగుచున్న సుబాబుల్ ఆకు వాడకం, ఈనిన మూడు నెలల లోపే కృత్రిమ గర్భధారణ చేయించడం, ఎద సూది చేసిన తర్వాత 20 రోజుల పాటు బెల్లం నీళ్లు, టెంకాయనీళ్లు లాంటివి త్రాగించడం, రోజుకి 100 గ్రాముల ఎముకల పొడి తినిపించడం, మునగాకు, కరివేపాకు మేపడం లాంటి చిన్న చిన్న చిట్కాలు పాటించడం లాంటి విషయాలుపై పాడి రైతులకు ప్రత్యేక అవగాహన నిర్వహిం చారు. పశువులకు సరైన పోషణ కొరకు పచ్చిమేత, దాణాలతో పాటు కొండ చిగిరాకు, మునగాకు, కరివేపాకు, మొలకెత్తిన పెసలు, ఉలవలు, సద్దలు, రాగులు మేపినట్లైతే హార్మోన్స్ లోపం, పోషకార లోపాలు లేకుండా పశువులను త్వరగ చూలు కట్టించ వచ్చునని పేర్కొన్నారు. గర్భకోశ వ్యాధులతో ఉన్నవాటిని, ఎద లక్షణాల పశువులను, చూడి పశువులను చూపించి తగు జాగ్రత్తలు, నివారణోపాయాలను పశుగర్భకోశ నిపుణులు టివిసుధాకర్ రైతులకు, ఏహెచ్ఏ లకు, పశువైద్యులకు ప్రత్యేక శిక్షణ, మెలుకువలు తెలియచేసారు. కార్యక్రమం ముదిగుబ్బ పశువైద్యాధికారి డా.రామేశ్వరరావు, మండల ఏహెచ్ఏ లు , జిఎం లు పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలి

-చెరువులను నీటితో నింపాలి -రాజకీయ పార్టీల ఐక్యవేదిక డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం వంటి వెనుకబడిన జిల్లాల్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి చెరువుల అన్నింటిని నీటితో నింపాలని రాజకీయ పార్టీల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసిల్దార్ వెంకటేష్ కు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ శ్యామ్ కిరణ్, ఆర్.ఎస్.పి. ఏ.శ్రీనివాసులు, కేశవ, ఎం. ఐ.ఎం. పార్టీ మున్నా ఏ.పీ. ఆర్.ఎస్. పార్టీ నౌషాద్, బి. ఎస్.పి.హరి తదితరులు తహసిల్దార్ ను కలిసి ఈ మేరకు విన్నవించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అయినా రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం ప్రాంతాల వెనుకబడిన ప్రాంతాలుగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటి అభివృద్ధి కోసం అధికారంలోకి వచ్చిన ఏ పార్టీ కూడా పట్టించుకోలేదన్నారు. దీని కారణంగా వ్యవసాయ రంగంపై ఆధారపడిన రైతులు, కూలీలు, నిరుద్యోగ యువతీ, యువకులు ఆకలి కేకలతో పరాయి రాష్ట్రాలకు, విదేశాలకు నిరంతర వలసలు కూలీలుగా వెళ్లడం జరుగుతోందన్నారు. మన రాష్ట్రంలో అనేక ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నా రాయలసీమ ప్రాంతం మాత్రం పాలకుల పుణ్యమా అని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటుందని ఎద్దేవా చేశారు. గల్ఫ్ దేశాలు కూడా నిత్య కృత్యంగా వలసలు మారిన పరిస్థితి మనందరం చూస్తున్నామని, ఈ ప్రాంతాలకు సాగు, తాగునీరు ఇచ్చి తీర్చగలిగితే వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తే ప్రజల వలసలు అరికట్టి జీవన ఉపాధి అవకాశాలు పెంచాలన్నారు. రాష్ట్రంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగినహంద్రీ-నీవా, గాలేరు -నగరి, వెలుగొండ, శ్రీశైలం కుడి కాలువ, సోమశిల హై లెవెల్ ఎత్తిపోతల పథకం 41 యొక్క సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ప్రారంభించిన తెలుగుగంగ లాంటి ప్రాజెక్టులు పూర్తి చేస్తే రాయలసీమ ప్రాంతం ఎప్పుడో బాగుపడి ఉండేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సంవత్సరంలో 815 టీఎంసీలు నీళ్ల కృష్ణా నది నుండి సముద్రపు పాలు అయ్యాయని చెప్పారని, వాటిని రాయలసీమ ప్రాంతాలకు కాలువ ద్వారా చెరువుల నింపి ఉంటే ఈ ప్రాంతంలో తాగు, సాగునీరు పుష్కలంగా ఉండేవన్నారు. రాష్ట్రంలో రెండు మాత్రమే ఎన్డీఏ ప్రభుత్వం చెబుతోందని, ఒకటే అమరావతి, రెండు పోలవరం, ఇవి తప్ప ప్రధానమైన రాయలసీమ వెనకబడిన ప్రాంతాల ప్రాజెక్టుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం దురదృష్టకరమని ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమ ప్రాంత ప్రాజెక్టుల అభివృద్ధికి ఇప్పటికైనా అన్ని పార్టీల కలిసి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి, అదే విధంగా హిందూపురం ప్రాంతానికి ఉపయోగపడే రిజర్వాయర్ ను సోమందేపల్లి మండలం పందిపర్తి వద్ద నిర్మించాలని రాజకీయ పార్టీల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## కల్లు అంగళ్ళను తనిఖీ చేసిన అధికారులు

ప్రజాభూమి, లేపాక్షి:



మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం కల్లు అంగళ్లను ఎన్ఫోర్స్మెంట్, ఎక్సైజ్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రమైన లేపాక్షి లో హిందూపురం ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తన సిబ్బందితో కలిసి ఈడిగ రమేష్ కు చెందిన కల్లు అంగడిలో కల్లును రసాయనిక పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా మరో కల్లు దుకాణంలో జిల్లా ఎన్ఫోర్స్మెంట్ సీఐ ఆలీ బేగ్, ఎస్సై సత్యనారాయణ తన సిబ్బందితో కలిసి కల్లును పరీక్షించారు. వారు నిర్వహించిన పరీక్షల్లో కల్లులో కల్తీ లేదని సిఐలుతెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య మాట్లాడుతూ, పేదలకు సేద తీరేందుకు ఆరోగ్యకరమైన కల్లును మాత్రమే అమ్మకాలు జరపాలని కల్లు దుకాణాల యజమానులకు సూచించారు. ఎలాంటి మత్తు పదార్థాలను కలిపినా కల్లు దుకాణాల లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. లేపాక్షి మండల పరిధిలోని కల్లు దుకాణాలపై ఫిర్యాదులు రావడంతో జిల్లా అధికారుల సూచనల మేరకు కల్లు దుకాణాలపై మెరుపు దాడులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ పోలీసులు, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది ఉన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677